www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శనివారం 03, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 223 | పేజీలు: 08 | వెల: 5/-

## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

### తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు

హైదరాబాద్,జనవరి2 (వార్త వేదిక సూర్య): ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్‌కి పంపనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. తద్వారా హాల్ టికెట్‌లో తప్పొప్పులను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు హాల్‌టికెట్‌లో ముద్రించిన వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కి సమాచారం ఇవ్వాలని ఇంటర్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది.

# ఎందుకు విషం కక్కుతున్నారు?



- కడుపులో విషం తగ్గించుకుంటే మంచిది
- రియల్ ఎస్టేట్ కూడా ఒక ఇండస్ట్రీ
- నన్ను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారు
- గాంధీ సరోవర్ నిర్మాణానికి డిఫెన్స్ ల్యాండ్
- మంచిరేవుల దగ్గర శివాలయాన్ని అభివృద్ధి చేయబోతున్నాం
- మూసీ పరివాహకంలో గురుద్వార్ , మసీదు, చర్చి
- మూడు నదుల సంగమంగా బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్‌ను అభివృద్ధి
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య): మూసా, ఈసా నదుల సంగమం వద్ద మహాత్మా గాంధీ అస్థికలు కలిపిన చోట బాపూ ఘాట్ నిర్మించారు. మానవ నాగరికత నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి చెందింది. కాకతీయుల నుంచి నిజాం నవాబుల వరకు సాగు, తాగు నీటి అవసరాలతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా ప్రాజెక్టులు నిర్మించారు. 1908లో నగరాన్ని వరద ముంచెత్తితే? వరద సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిజాం సర్కారు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించింది.

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ఇప్పటికీ హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. ఆగర్భ శ్రీమంతుల ఫామ్ హౌజుల డ్రైనేజీతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లో కలుపుతుంటే ఉక్కు పాదం మోపాం. ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గకుండా ముందుకు వెళ్లాం. లండన్ థేమ్స్ రివర్, న్యూయార్క్ జపాన్, సౌత్ కొరియా, సింగపూర్ లాంటి దేశాలను పర్యటించాం. ప్రపంచస్థాయి నగరాలన్నీ నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకున్నాయి.

గుజరాత్ సబర్మతీ నది ప్రక్షాళన సమయంలో 60 వేల కుటుంబాలను తరలించారు. ఉత్తర్ ప్రదేశ్ లో గంగా నది ప్రక్షాళన చేసి రివర్ ఫ్రంట్ కట్టుకున్నారు. బీజేపీ నాయకులు వాటిని అభివృద్ధి మంత్రంగా ప్రచారం చేసుకున్నారు. మేం వాటిని వ్యతిరేకించలేదు.

తప్పుపట్టడం లేదు. మూసీ కాలుష్యం కారణంగా నల్లగొండ జిల్లా ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. కంపెనీల కలుషితాల నుంచి జంతువుల కళేబరాల వరకు మూసీలో కలుస్తున్నాయి.

మూసీ పరీవాహక ప్రాంత మహిళలు గర్భం దాల్చలేకపోతున్నారని వైద్యులు చెప్పిన పరిస్థితి. ప్రపంచ నగరాలు అభివృద్ధి చెందుతున్న విధానాలను చూశాక మూసీలో శుద్ధమైన నీరు ప్రవహించాల్సిందేనని ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. కన్సల్టెన్సీలను అపాయింట్ చేసుకుని మూసీ ప్రక్షాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పాం. బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ రెండు నదులు కలిసే చోట ఎ షేప్ లో అభివృద్ధి జరుగుతోంది. గోదావరి జలాలను తరలించి మూసీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనుకుంటున్నాం

మిగతా 2లో..

## మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

- గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం
- మూసీ పరివాహకరంలో నైట్ బజార్‌ల అభివృద్ధి
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలివేటెడ్ కారడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కొందరు కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సిఎం రేవంత్ వివరణ

హైదరాబాద్,జనవరి 2(వార్త వేదిక సూర్య): మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని

మిగతా 2లో..




## ఫిబ్రవరిలో మున్సి'పోల్స్'..!



- నెలాఖరులో నోటిఫికేషన్ ఛాన్స్
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,జనవరి 2 (వార్త వేదిక సూర్య): ఈ నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్‌చాట్ చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి చూస్తున్నామని.. వారి పంతం నెగ్గించుకోవడానికి ఏమైనా చేస్తారని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ముఖం బీఆర్ఎస్ నేతలకు లేదని ఎద్దేవా చేశారు. తమ తప్పు ఉంటే అసెంబ్లీలో

మిగతా 2లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్



- స్పీకర్ ఏకపక్ష వైఖరి, ప్రభుత్వ అప్రజాస్వామిక ధోరణికి నిరసనగా ఈ అసెంబ్లీ సమావేశాలను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తోంది
- మూసీ కంపు కంటే సీఎం మాటల కంపు ఎక్కువైంది
- మూసీ ప్రక్షాళన కాదు.. ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాలి
- రాహుల్ గాంధీ దేశమంతా రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతుంటే.. ఇక్కడ రేవంత్ రెడ్డి మాత్రం అసెంబ్లీ సాక్షిగా రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు. ఇదేనా కాంగ్రెస్ తీరు?
- గన్‌పార్క్ వద్ద మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు

### అసెంబ్లీ సమావేశాలు బహిష్కరిస్తున్నాం

హైదరాబాద్,జనవరి 2 (వార్త వేదిక సూర్య): శాసనసభను స్పీకర్ ఏకపక్షంగా నడుపుతున్న తీరుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రజాస్వామిక, అసభ్యకర ప్రవర్తనకు నిరసనగా.. ఈ అసెంబ్లీ సమావేశాలను పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ఏమన్నారంటే.. శాసనసభ నడుస్తున్న తీరు ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. బీఏసీ సమావేశానికి మమ్మల్ని గంటన్నర సేపు వెయిట్ చేయించి అవమానించారు. ఈ సమావేశంలో సభను 7 రోజుల పాటు నడపాలని, ఆ తర్వాత మళ్ళీ సమావేశమై తదుపరి షెడ్యూల్ నిర్ణయిద్దామని స్పష్టంగా అనుకున్నాం.

మిగతా 2లో..




## మున్సిపల్ పరిపాలన వ్యవస్థ పటిష్టం

- జీహెచ్‌ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందిస్తాం
- పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లుపై శ్రీధర్ బాబు
- నిపుణుల సలహాతో ముందుకు వెళ్లాలన్న కూనంనేని

హైదరాబాద్,జనవరి2 (వార్త వేదిక సూర్య): మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్‌ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం జరిగిందన్నారు. మూసీ విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర

మిగతా 2లో..

## మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై బురద చల్లుతారా?




- జాతీయ అబద్ధాల పోటీలు నిర్వహిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవార్డులు ఖాయం
- 811 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని ఒప్పందం చేసుకున్నదే కేసీఆర్
- తెలంగాణకు రావాల్సిన వాటాను కేసీఆర్ ఏపీకి ధారాదత్తం చేస్తూ సంతకం చేసింది నిజమే
- ఆ ఒప్పంద పత్రాలను ఆనాడు బయటపెట్టిందే నేను
- యూపీఏ సర్కార్ చేసిన విభజన చట్టం పరిమితులవల్లే తెలంగాణకు అన్యాయం
- కృష్ణా బేసిన్ మొత్తాన్ని శాస్త్రీయంగా పునర్విభజన చేసేలా అవ కాశం కల్పిస్తూ కొత్త ట్రైబ్యునల్‌కు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ఇచ్చారు
- పాలమూరు రంగారెడ్డిపై కేంద్రం అడిగిన నీటి వివరాలు ఇవ్వకుండా రెండు ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి
- అందుకే డీపీఆర్‌ను కేంద్రం వెనక్కు పంపింది
- సమగ్ర వివరాలతో కేంద్ర గైడ్ లైన్స్‌తో డీపీఆర్ పంపకుండా కేంద్రం నిధులిస్తుందనడం హాస్యాస్పదం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య): కృష్ణా జలాల వాటా వినియోగంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పచ్చి అబద్ధాలాడుతూ కేంద్రాన్ని దూషించడం అలవాటుగా మారింది. అందాల పోటీల మాదిరిగా హైదరాబాద్‌లో "జాతీయ అబద్ధాల పోటీలు" నిర్వహిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మొదటి రెండు అవార్డులు దక్కుతాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. నీటి కేటాయింపుల్లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సింది పోయి ప్రజలను గందరగోళంలోకి నెట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నీచ రాజకీయం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాల్సిన పవిత్రమైన అసెంబ్లీని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సిగ్గు చేటు. నీటి వాటా పంపకాల విషయంలో తెలంగాణకు మొట్టమొదట అన్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ.రాష్ట్ర విభజన చట్టం- 2014లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కృష్ణా జలాల వాటా పంపిణీకి సంబంధించి బచావత్ ట్రైబ్యునల్ చేసిన కేటాయింపుల వివాదాలను టచ్ చేయరాదని పేర్కొంటూ విభజన చట్టంలో సెక్షన్ 89ను చేర్చి తెలంగాణకు అన్యాయం చేసింది నిజం కాదా? నాటి నీటి కేటాయింపులపై పరిశీలన చేసే అవకాశమే కొత్త ట్రైబ్యునల్ కు లేకపోవడంవల్లతెలంగాణకు తీరని అన్యాయం జరుగుతోంది.

తెలంగాణాకు యూపీఏ చేసిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు 2023 అక్టోబరు 6న మోదీ ప్రభుత్వం కొత్త ట్రైబ్యునల్‌కు సంబంధించి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సు ఇస్తూ గెజిట్ నోటిఫికే షన్ జారీ చేసింది. తద్వారా, కృష్ణా బేసిన్ మొత్తాన్ని శాస్త్రీయంగా పునర్విభజన చేసే అవకాశం

మిగతా 2లో..

## పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు



- అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా
- ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

మాస్కో,జనవరి2: యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగు తుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత

మిగతా 2లో..

## మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి



- పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి
- అసెంబ్లీలో ఎఐఎం సభ్యుడు అక్బరుద్దీన్

హైదరాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య): మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదల పరిష్కారం

- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

న్యూఢిల్లీ,జనవరి2(వార్త వేదిక సూర్య): తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు



ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అదిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో

మిగతా 2లో..

### జలవివాదాల పరిష్కారానికి చొరవ

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య): జల వివాదాల పరిష్కారానికి కేందప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్

మిగతా 2లో..

## గూడ్స్ వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్



- ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు
- వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,జనవరి2 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఫిబ్రవరిలో మున్సి 'పోల్స్'..!

(మొదటి పేజీ తరువాయి)

నిరూపించాలని సవాల్ విసిరారు. మూసీ అంశంలో బీఆర్ఎస్ నేతలే రన్నింగ్ కామెంటరీ చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయిందని.. ఉనికి కాపాడుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రేగా పథకంపై, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేక బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పేదవారి పథకం గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీటిని అందించడానికి సోలార్ పవర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇందుకోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో కనీసం గౌరవం ఇవ్వలేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

## మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ఎలాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

## మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి
# కేంద్రంపై బురద చల్లుతారా?

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్, లీగల్ వాదనలు సమర్థంగా వినిపించే అంశంపై దృష్టి సారించకుండా స్వార్థ రాజకీయ లబ్ది కోసం అడ్డగోలుగా మాట్లాడుతుండటం సిగ్గు చేటు.

నీటి కేటాయింపుల్లో నాటి కేసీఆర్ ప్రభుత్వం ఏపీకి ఉద్దేశపూర్వక సాయం చేస్తూ తెలంగాణకు తీరని అన్యాయం చేసింది. 811 టీఎంసీల క్రిష్ణా జలాల్లో తెలంగాణకు 555 టీఎంసీల నీటి వాటా దక్కాల్సి ఉండగా, 299 టీఎంసీలు చాలు అని అంగీకరిస్తూ కేసీఆర్ 2015 జూన్ 19న కేంద్రం ఏర్పాటు చేసిన సమావేశంలో, 1వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఒప్పందం చేసుకుని తెలంగాణ హక్కులను కాలరాశారు. ఏపీ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తూ తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నా ఆనాడు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ అంశాన్ని వివరిస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ 2020 మే 12న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో కేంద్ర జలశక్తికి నేను లేఖరాశాను. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌వెంటనే స్పందించి అపెక్స్ కౌన్సిల్ ఆమోదం పొందేదాకా ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపాలని కృష్ణా బోర్డును కోరితే... ఆ బోర్డు (ఐఖీఓః) తెలంగాణ చట్టబద్ధమైన ప్రయోజనాలను కాపాడాలని ఒఖ ప్రభుత్వానికి ఐదుసార్లు లేఖలు (15 మే 2020, 20 మే 2020, 16 జూన్ 2020, 1 జూలై 2020 మరియు 30 జూలై 2020 తేదీల్లో) రాసింది. కానీకేసీఆర్ మాత్రం ఈ విషయంలో కనీసం కేంద్రానికి లేఖ రాయలేదు. సాయం కోరలేదు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (ఒమా) ప్రాజెక్టు నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంటెండర్లు పిలిచి క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్న సమయంలో తెలంగాణకు జరిగే నష్టాన్ని వివరిస్తూ ఆనాడు మళ్లీ నేను 2020 జులై 29న కేంద్రానికి లేఖ రాస్తూ అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్నిఏర్పాటు చేయాలని కోరాను. కేంద్రం వెంటనే స్పందించి 2020 ఆగస్టు 5న అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కేంద్రం చొరవ తీసుకుంటే...ఆ సమావేశానికి కూడా కేసీఆర్ వెళ్లకుండా వాయిదా కోరుతూ ఏపీ ప్రభుత్వానికి ఉద్దేశపూర్వకంగా సహాయం చేసి తెలంగాణకు తీరని నష్టం కలిగించారు. నీటి కేటాయింపులపై కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుకు కేంద్రం సానుకూలంగా ఉన్నా సుప్రీంకోర్టులో కేసుల పేరుతో దాదాపు 8 ఏళ్లపాటు కొత్త ట్రిబ్యునల్ రాకుండా జాప్యం చేసింది కూడా కేసీఆరే.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో కేంద్రంపై విమర్శలు చేయడం కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల రాజకీయ అవగాహనారాహిత్యానికి నిదర్శనం. ఈ విషయంలో హరీష్ రావు ఏం మాట్లాడుతున్నరో ఆయనకే అవగాహన లేదు. గోదావరి వాటర్ ట్రిబ్యునల్ ప్రకారం పోలవరం ద్వారా 45 టీఎంసీల నీటిని ఉమ్మడి ఏపీలోని ఎగువ ప్రాంతానికి వినియోగించు కోవాలని కేంద్రం చెప్పింది నిజం కాదా? ఆ మొత్తం నీటిని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు వాడుకోవాలని కేంద్రం సూచించింది నిజం కాదా? చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై నెపం మోపుతూ హరీష్ రావు ఆరోపణలు చేయడం విడ్డూరం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి 90 టీఎంసీల నీటి వినియోగం సమగ్ర వివరాలు పంపకపోవడంవల్లే రాష్ట్ర ప్రభుత్వం పంపిన డీపీఆర్ ను తిరిగి వెనక్కు పంపిందే తప్ప తిరస్కరించలేదు. ఈ విషయంలో నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి.

ఆ పార్టీలు చేసిన తప్పిదాలను కేంద్రంపై నెట్టడం దుర్మార్గం. నీటి వినియోగం, కేటాయింపులపై కేంద్ర జల వనరుల సంఘం(సీడబ్ల్యూసీ) కోరిన వివరాలు పంపిస్తే తప్పకుండా డీపీఆర్ ఆమోదం పొందుతుంది. ఇవేమీ చేయకుండా ప్రధానమంత్రి క్రుషి సంచాయ్ యోజన కింద పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి 60 శాతం నిధులను కేంద్రం నుండి తెస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఇకనైనా నీటి కేటాయింపులు, డీపీఆర్ రూపకల్పనలో చేసిన తప్పిదాలను, తెలంగాణకు చేసిన అన్యాయాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒప్పుకుని రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. అసెంబ్లీలో ఒకరిపై ఒకరు తిట్లు, దూషణలతో కాలయాపన చేయకుండా చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని తెలంగాణ హక్కులను కాపాడాలి. ఈ విషయంలో కేంద్రం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉంది.

## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుధీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోటి చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

## ఎందుకు విషం కక్కుతున్నారు?

(మొదటి పేజీ తరువాయి)

20 TMC లలో 15 టీఎంసీలు తాగు నీటి అవసరాలకు, 5 టీఎంసీలు మూసీలో నిరంతరం శుద్ధమైన నీరు పాటించేందుకు ఉపయోగించాలనుకుంటున్నాం. మూడు నదుల సంగమంగా బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్‌ను అభివృద్ధి చేయబోతున్నాం. మార్చి 31లోగా అంచనాలు సిద్ధం చేసి టెండర్లు వేసి అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. ADB బ్యాంకు రూ.4 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించింది.

గాంధీ సరోవర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతించింది. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని భావిస్తున్నాం. ఓల్డ్ సిటీని మేం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. ఓల్డ్ సిటీ ఒరిజినల్ సిటీ. ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతాం. కొంతమంది నన్ను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారు. రియల్ ఎస్టేట్ కూడా ఒక ఇండస్ట్రీ. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారు.

రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుంది. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుంది. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరం. నేను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారు? నిజాలు ప్రజలకు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు? మూసీ ప్రక్షాళన చేయాలని వాళ్ల బీఆరెస్ ఎమ్మెల్యేలు కూడా కోరుతున్నారు. మూసీ పరీవాహక ప్రాంత పేదలకు మెరుగైన వసతులు కల్పిస్తామంటే వాళ్లు అలాగే ఉండాలన్నట్లుగా విపక్షం ప్రవర్తిస్తున్నది.

మంచిరేవుల దగ్గర మూసీ పరివాహకంలో ఉన్న పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేయబోతున్నాం. మూసీ పరివాహకంలో గురుద్వార్, మసీదు, చర్చి లను నిర్మించి మత సామరస్యాన్ని చాటబోతున్నాం. డీపీఆర్ సిద్ధమయ్యాక అందరి సలహాలు, సూచనలు తీసుకుంటాం. గాంధీ సరోవర్ నిర్మాణానికి డిఫెన్స్ ల్యాండ్ ఇవ్వడానికి కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సూచనప్రాయంగా అంగీకరించారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు నా సూచన. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పండి. పేదలకు మంచి ఇండ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దాం. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చి దిద్దాలనేదే మా సంకల్పం. మేం మంచి పని చేయాలను కుంటున్నాం. మీ సూచనలు సలహాలు ఇవ్వండి. డీపీఆర్ సిద్ధమయ్యాక, ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటాం. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిది.

# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్‌స్టలెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్దమయ్యాక ఎమ్మెల్యేలం దరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## గూడ్స్ వాహనాలపై
## 7.5 శాతం లైఫ్ టాక్స్

(మొదటి పేజీ తరువాయి)

ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్ట్రకేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.

త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారధిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారధిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారధిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయని..ఒక్కొక్కటిగా వాహనాలు పరిశీలించడం కుదరదని చెప్పుకొచ్చారు. ఎవరికీ వారే స్వయంగా వాహనాల ఫిట్‌నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. బ్లాక్ స్పాట్‌లను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతి వేగాన్ని కట్టడి చేసేలా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్ సేఫ్టీ మంత్‌పై లేఖ రాశారని ప్రస్తావించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రోడ్ సేఫ్టీపై ప్రజలు, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గూడ్స్ ఆటోలకు, తేలికపాటి వాహనాలకు మాత్రమే త్రైమాసిక టాక్స్ నుంచి లైఫ్ టాక్స్‌లోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దాదాపు రూ.1000 కోట్లు టాక్స్‌ను ప్రభుత్వం నష్టపోయిందని అన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ఎయిర్ క్వాలిటీ 300 దాటిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతాయని.. దీంతో కాలుష్యాన్ని అరికడుతున్నామని చెప్పుకొచ్చారు. స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని.. 15 ఏళ్లు దాటిన వాహనాలు ఈ స్క్రాప్ పాలసీలోకి వస్తాయని వెల్లడించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
# వాకౌట్

(మొదటి పేజీ తరువాయి)

కానీ, సభలో ప్రవేశపెట్టిన మినిట్స్ లో మాత్రం సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ నిర్ణయానికే వదిలేస్తున్నాం అని తప్పుడు సమాచారం పొందుపరిచారు. స్పీకర్ సభను కస్టోడియన్ లా కాకుండా, ఏకపక్షంగా నడుపుతున్నారు. సభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షంగా మా బాధ్యత. క్వశ్చన్ అవర్ లో 10 ప్రశ్నలు ఉంటే, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని మా మైక్ కట్ చేశారు.

పార్లమెంట్ లో ప్రధాని మోదీని రాహుల్ గాంధీ విమర్శించలేదా? మరి ఇక్కడ మేము సీఎంను ప్రశ్నిస్తే మైక్ ఎందుకు ఆపేస్తున్నారు? ముఖ్యమంత్రిని విమర్శించవద్దని స్పీకర్ మాకు రూల్స్ చెప్పడం ఎక్కడి పద్ధతి. ప్రతిపక్షం మాట్లాడకూడదంటే అసలు సభ ఎందుకు? మమ్మల్ని ఎందుకు పిలిచినట్లు? మూసీ నది కంపు కంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల కంపు ఎక్కువైపోయింది. మూసీ ప్రక్షాళన కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. సభలో సీఎం బాడీ షేమింగ్ చేస్తూ మాట్లాడుతున్నారు. ఒక ముఖ్యమంత్రిలా కాకుండా వీధి రౌడీలా ప్రవర్తిస్తున్నారు. అసెంబ్లీని సీఎల్పీ మీటింగ్ లా, గాంధీ భవన్ లా మార్చేశారు. సభలో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బయట మాట్లాడినట్లే సొల్లు వాగుడు వాగుతున్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడు, పదేళ్లు సీఎంగా చేసిన కేసీఆర్ ని పట్టుకుని అడ్డగోలుగా మాట్లాడారు. కేసీఆర్ పై సీఎం వాడిన భాషను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. రేవంత్ రెడ్డి.. నువ్వే అసలైన తెలంగాణ ద్రోహివి, తెలంగాణ నీటి ద్రోహివి. మూసీపై చర్చకు మేము సిద్ధం. షార్ట్ డిస్కషన్ పెట్టండి, రోజంతా చర్చిద్దాం. కానీ క్వశ్చన్ అవర్ లో సీఎం వచ్చి గంటన్నర సేపు అడ్డగోలుగా మాట్లాడితే ఎలా?

మూసీ ప్రక్షాళనకు గోదావరి జలాలను మల్లన్న సాగర్ నుంచి తెస్తున్నారా అని అడిగాము దానికి సమాధానం చెప్పలేదు. మూసీలో ఇళు కోల్పోయిన పేదలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరాము. వీటికి సమాధానం చెప్పకుండా ఎదురుదాడి చేస్తున్నారు. మూసీ శుద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 32 ఎస్టీపీ లను కట్టింది. మరో 39 ఎస్టీపీల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం. అది మా చిత్తశుద్ధి. రాహుల్ గాంధీ దేశంలో రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతుంటే.. ఇక్కడ రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు. అవినీతికి ఆఫిషియల్ గా రేట్లు పెట్టి మరీ పెంచిన రేవంత్ రెడ్డికి మా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. సభలో అందరికీ సమాన హక్కులు కల్పించాల్సిన స్పీకర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు. స్పీకర్ తీరుకు, ప్రభుత్వ అహంకారపూరిత వైఖరికి నిరసనగా ఈ అసెంబ్లీ సమావేశాలను పూర్తిగా బహిష్కరిస్తున్నాం.

## మున్సిపల్ పరిపాలన
# వ్యవస్థ పటిష్టం

(మొదటి పేజీ తరువాయి)

సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుం టున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత మున్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే పక్రియ చేపట్టాం అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించాం. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో మున్ముందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం అని మంత్రి వెల్లడించారు. జీహెచ్ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడించింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారని శ్రీధర్ బాబుఅన్నారు. మున్సిపాలిటీల విలీనంతో హైదరాబాద్.. అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని సీపీఐ ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. వికేంద్రీకరణలో జాగ్రత్త వహించాలని, పరిపాలన సామర్థ్యాన్ని సరిచూసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచ మహానగరంగా మారాలని గొప్పలకు పోతే తిప్పలు తప్పవన్నారు. మౌలిక సమస్యలు ఎలా పరిష్కరించాలన్న దానిపై ఆలోచన చేయాలని చెప్పారు. వర్షాకాలంలో చిన్న వర్షాలకే హైదరాబాద్‌లో ట్రాఫిక్‌జామ్ అవుతుందన్నారు. జిల్లాలు మహానగరంలో విలీనం అవుతున్నాయని, ప్రపంచంలో ఉన్న సౌకర్యాలు కల్పించే అవకాశముందని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరముందని అభిప్రాయ పడ్డారు. కాలుష్య, డ్రైనేజీ, రోడ్డు వంటి అంశాలపై మేధావులతో చర్చించాలని చెప్పారు.

# జలవివాదాల పరిష్కారానికి చొరవ

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోట్గి చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం ఛైర్మన్ నేతృత్వం వహించనున్నారు.




## ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారీ పడి గీత కార్మికుడికి గాయాలు



**మోటకొండూరు, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారీ పడి ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన మండలంలోని నాంచారిపేట గ్రామంలో చోటు చేసుకుంది. నాంచారిపేట గ్రామానికి చెందిన పోతగాని శంకర్ అనే గీత కార్మికుడు వృత్తి నిర్వహణలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారీ కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని భువనగిరి వినూత్న ఆసుపత్రికి తరలించారు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన పోతగాని శంకర్ ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, గీత కార్మికులు కోరుతున్నారు.

## సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్‌ను సన్మానించిన పాశం యాదగిరి

**యాదాద్రి భువనగి, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్‌లో తుర్కపల్లి మండలంలోని జేతురంతా తండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ని తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి భూక్య



సంతోష్ నాయక్‌ని సన్మానించడం జరిగింది, తమ్ముడు సామాజిక బాధ్యత కలిగి సబండ వర్గ ప్రజల కోసం, హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన టువంటి తమ్ముడు ఈరోజు సర్పంచ్ గెలవడం చాలా సంతోషకరమైన విషయం, నాతోపాటు అనేక ఉద్యమాల్లో ప్రజా పోరాటాలలో పాల్గొన్న తమ్ముడు భవిష్యత్తులో ఉన్నత శిఖరం చేరుకోవాలని ఆశిస్తున్నానని పాశం యాదగిరి కొనియాడారు.

## ఆరెగూడెం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన సర్పంచ్ పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య:** మూటకొండూర్ మండలం ఆరెగూడెం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ ముదిరాజ్ ఆధ్యర్యంలో పంపిణీ చేసారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతి మహిళకు ఈ చీరలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు సంఘ బంధం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో "ఇందిరా మహిళ శక్తి" చీరల పంపిణీ


**మోటకొండూరు/వార్త వేధిక సూర్య:** మోటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుడిగే బాల రాజు గౌడ్, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, సినియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు.

## టిజివిబిలో ఆధార్ సెంటర్ ప్రారంభం

**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** ఆధార్ సెంటర్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీజీవిబి బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ కోరారు. శుక్రవారం నాడు స్థానిక తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్‌లో నూతన ఆధార్ సెంటర్ ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సెంటర్ నిర్వాహకులు రేగోటి హరి పాల్గొన్నారు.



# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు.. పట్టించుకోని అధికారులు

### బెల్టు జోరు అధికారుల కనుసన్నల్లోనే..
### సుద్దాల 9వార్డ్ నెంబర్ ఎగమాటి వేణుగోపాల్ రెడ్డి ఫైర్



**గుండాల, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** ఈ సందర్భంగా 9వార్డ్ నెంబర్ ఎగమాటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీకొకటి ఉంది పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలునేడు పల్లెల్లో గల్లీకొకటి వెలుస్తున్నాయి.

మద్యం విక్రయితలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో ఉదయం 5 గంటల నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండటంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్టుషాపులు గ్రామాల్లో మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడంతో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం, గొడవలు వంటి సంఘటనలు చోటు, చేసుకోవడంతో గుండాల మండలం గ్రామం సుద్దాల గ్రామాల్లో మద్యం నిషేధిస్తూ సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే ధారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరగడానికి మద్యం



కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై సుద్దాల గ్రామ ప్రజలు అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారో వేచిచుడాలని అన్నారు.

### సుద్దాల గ్రామ పంచాయతీ ఆవరణలో
# నూతన నిర్మాణ టాయిలెట్స్ కాంప్లెక్స్‌కి నాంది...

### ప్రజలకు ఇబ్బందులు కలగకుండా టాయిలెట్స్ ఏర్పాటు.

**గుండాల, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** ప్రజలకు ఇబ్బందులు కలవకుండా టాయిలెట్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని సుద్దాల గ్రామ సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్ అన్నారు. మండలంలో గ్రామంలో మహిళా ప్రాంగణం ( సంఘ బంధం ) కార్యాలయం వద్ద టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు శుక్రవారం నాడు ముగ్గు పోశారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ సుద్దాల గ్రామ ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్న తన శక్తి మేరకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాసం నగేష్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజీ ఉపసర్పంచ్ బత్తిని రవి గౌడ్, వార్డు సభ్యులు ఏ మొగులాల్ ,వై మైసయ్య, గడుసు నరసింహ, ఏలే అనిత, శివాజీ, వై,జయమ్మ, ఎల్లయ్య గ్రామస్తులు మిర్యాల ఐలయ్య , కుమార్ గడ్డమీద పరశురాములు, కాసం శ్రీను, సంఘ బంధం వి వో. ఏ. పాములపర్తి మంజుల, కారోబార్ వై గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరును కమ్మేసిన పొగమంచు....

### వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

**మోత్కూరు, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** శీతాకాలం ప్రభావం మోత్కూరులో తీవ్రంగా కనిపిస్తోంది. గత రెండు,మూడు రోజులుగా తెల్లవారుజామున మోత్కూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఉదయం సూర్యుడు ఉదయించినప్పటికీ ఉదయం 9;30 గంటలకు పొగమంచు తొలగకపోవడంతో రహదారులు, పొలాలు, నివాస ప్రాంతాలు మసకబారిన దృశ్యాలతో కనిపించాయి. ప్రత్యేకంగా మోత్కూరులో శుక్రవారం తెల్లవారుజామున ప్రధాన రహదారులపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్రధాన రహదారు లల్లో కనబడే దూరం తగ్గిపోవడంతో ఆర్టీసీ బస్సులు, లారీలు, డీసీఎం ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు నెమ్మదిగా ప్రయాణం చేయవల్సి వచ్చింది. పాఠశాలలు, వ్యవసాయ పనుల కోసం బయలు దేరే రైతులు, కూలీలు అప్రమత్తంగా ముందుకు సాగారు.పొగమంచు ప్రభావంతో ఉదయపు ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో గీత కార్మికులు సైతం తాటి చెట్లను ఎక్కలేక పోయారు.ఈ చలి తీవ్రత పెరగడంతో వృద్ధులు, చిన్నపిల్లలు చలితో ఇళ్లలోనే ఉండేందుకు మొగ్గుచూపారు. గ్రామీణ ప్రాంతాలల్లో ఉదయం వేళల్లో సాధారణంగా కనిపించే చలిమంటలు, వెచ్చని టీ స్టాళ్ల వద్ద గుమిగూడే ప్రజల దృశ్యాలు స్పష్టంగా దర్శనమిచ్చాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, పొగమంచు వల్ల పంటలకు తాత్కాలికంగా తేమ పెరిగినప్పటికీ దీర్ఘకాలం ఇలాగే కొనసాగితే తెగుళ్లు, ఫంగస్ సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఇంకా





కొన్ని రోజుల పాటు ఉదయం వేళల్లో పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. పొగమంచు ఉన్న సమయాలలో వాహనదారులు రహదారులపై నెమ్మదిగా వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

### అరూరు గ్రామపంచాయతీకీ
# స్ట్రీట్ లైట్స్ అందజేత

**వలిగొండ, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామపంచాయతీ 3వ వార్డు మెంబర్ కసర బోయిన మత్యగిరి తను సొంత నిధులతో స్ట్రీట్ లైట్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంతరెడ్డి మరియు అరూర్ గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు , గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్ , మాజీ మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కోడి తాల కర్ణాకర్, వార్డు నెంబర్లు రేక మత్స్యగిరి, వేముల అనిల్ కుమార్, కేదరినరేష్-మనీషా, దామర అంజయ్య, జక్కల మత్స్యగిరి, కసరబోయిన వెంకటేశం, నరాముల మహేష్, ముక్కాల గణేష్, కొప్పుల మధు, బుర్ర శివ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## చేనేత అభివృద్ధికి చర్యలు తీసుకునేలా

# ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తా..

**- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యే సాంబశివరావు**

**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో సుమారు లక్ష కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, సంక్షోభంలో చేనేత రంగాన్ని గట్టు ఎక్కించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకునేలా ఒత్తిడి తీసుకొస్తానని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావులు అన్నారు..శుక్రవారం నాడు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు లకు హైదరా బాద్‌లోని అసెంబ్లీ ఆవరణంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షే మానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలను,ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.1 లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్టు 14 నెలల క్రితం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రకటించి . రూ. 33 కోట్లు రుణమాఫీ కోసం విడుదల చేస్తున్నామని ఆయన వెల్లడించారని నేటికీ జాడ పత్తా లేదన్నారు. చేనేత కార్మికుల రుణ బకాయిల వివరాలన్నీ ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నందున నిధులను వెంటనే విడుదల చేసి రైతన్నల మాదిరిగా నేతన్నలను రుణ విముక్తులను చేయాలన్నారు.

**సహకార సంఘాల అప్పుల మాఫీ చేయాలి..**

చేనేత, జౌళి శాఖ పర్యవేక్షణలో రాష్ట్రంలో 527 చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేశారని .టెస్కో" కొనుగోలు చేసిన వస్త్రాలకు వెంటనే డబ్బులు చెల్లించడం లేదని, నెలల తరబడి జాప్యం జరుగుతుందని. ఆవేదన వ్యక్తం చేశారు దీంతో వడ్డీల భారం పెరిగి చేనేత సహకార సంఘాలు అప్పుల్లో కూరుకుపోయాయని , వడ్డీల భారం పెరిగి చాలా చేనేత సంఘాలు మూత పడ్డాయని పేర్కొన్నారు. . ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు వస్త్రాలు కొనడం వల్ల కార్మికులకు కనీస కూలీ గిట్టుబాటు కావడం లేదన్నారు . చేనేత కార్మికులకు ఉపాధి దొరకని పరిస్థితి ఏర్పడిందని, చేనేత సహకార సంఘాల రుణాలన్నింటినీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల ద్వారా కొత్తగా రుణ సహాయం అందించి మూతబడిన సంఘాలన్నింటినీ తెరిపించాలని కోరారు.

**ఎన్నికలు నిర్వహించాలి**

సహకార చట్టం ప్రకారం చేనేత సహకార సంఘాలకు 2013లో ఎన్నికల నిర్వహించారు. 2018తో వాటి కాలపరిమితి ముగిసిందని ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని పాతపాలక వర్గాలనే ప్రతి ఆరు నెలలకు ఒక పర్యాయం పొడిగిస్తున్నారన్నారు చేనేత సహకార సంఘాల సమాఖ్య "టెస్కో" కు సైతం పాలకవర్గం లేదు. చేనేతల సంక్షేమం పట్టించుకునేవారు లేకుండా పోయారని. చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసి ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించాలన్నారు..

**"నేతన్నకు భరోసా" పథకం అమలు చేయాలి**





రాష్ట్ర ప్రభుత్వం "నేతన్నకు భరోసా" పథకాన్ని ప్రకటించిందన్నారు జియో టాగ్ మగ్గం వేసే చేనేత కార్మికుడికి ఏడాదికి రూ.18,000, ఒక అనుబంధ కార్మికుడికి రూ. 6000 చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతుంది. ఆ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు.

**రెట్టింపు ధరకు అమ్మడం న్యాయమేనా?**

చేనేత సహకార సంఘాల నుంచి కొనుగోలు చేసిన వస్త్రాలను టెస్కో దుకాణాల్లో దాదాపు రెట్టింపు ధరకు అమ్ముతున్నారని అన్నారు. 30% డిస్కౌంట్ ఇవ్వాలి. . చేనేత వస్త్రాలు మగ్గాలపై వేసే అనుబంధ కార్మికులు రాష్ట్రంలో సుమారు లక్ష మంది ఉన్నారని ఆయా కుటుంబాలకు ఏడాది నిండా పని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పాశి కంటి లక్ష్మీనర్సయ్య ఎమ్మెల్సీ సత్యం దృష్టికి తీసుకురాగా ఆయన చేనేత కార్మికుల సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రభుత్వంపై ఒత్తి తీసుకొస్తానని భరోసా కల్పించినట్లు లక్ష్మీ నర్సయ్య తెలిపారు.

# ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** పేద ప్రజల కోసం నిరంతరం ఉద్యమాలను నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతిని పురస్కరించుకొని ఈనెల 18న రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే లక్షలాదిమందితో బహిరంగ సభకు మేధావులు విద్యావేత్తలు,యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య లు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల కౌన్సిల్ సమావేశం మండల నాయకులు చాపల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిదులుగా వారు



పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ పట్టణంలో ఆవిర్భావిం చిదన్నారు. నాటి స్వాతంత్ర పోరాటంతో పాటు తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ సమావేశంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాల కార్యదర్శులు అన్నెపు వెంకట్, రేఖల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు పులకరపు మల్లేశం, కందుకూరు వెంకన్న, మొగుళ్ల శేఖర్ రెడ్డి, బుశిపాక నర్సింహ్మా, తొంట మాధవి, కొమ్ము రాములు, పోచం కన్నయ్య, చేడేనగేష్, బొనిగ సుదర్శన్ రెడ్డి, ఎండి అబ్బ సాయిలు, దొండ ఎల్లయ్య, గొలుసుల యాదగిరి, పెండెం వెంకటేశ్వర్లు, చేడే సుంద రయ్య, యాట రామచంద్రం బోడ సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## చాడలో ఆలయానికి, స్మశాన వాటికకు బోర్లు విరాళం

**తన తండ్రి దొంతి ముత్యాలు ముదిరాజ్ జ్ఞాపకార్థం**

**కుమారుడు దొంతి నర్సింహ ముదిరాజ్ ఉదారత**

**కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య:** ఆధ్యాత్మిక సేవలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలోని లోని ఎస్సీ స్మశానవాటికలో స్నానాల కోసం మరియు గ్రామంలోని ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద చాడ గ్రామ వాసి దొంతి నర్సింహ ముదిరాజ్ సొంత నిధులతో బోర్లు వేయించారు. తన



తండ్రి దొంతి ముత్యాలు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాలు చేస్తునట్టు ఆయన తెలిపారు.ఆయన ఉదారతకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాడ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ముదిరాజు సంఘం చాడ అద్యక్షుడు దొంతి శ్రీనివాస్, వార్డ్ మెంబర్ చందుపట్ల మహేష్, మాజీ సర్పంచ్ ముస్తల సుదర్శన్ ,గంధమల్ల చంద్రయ్య, గంధమల్ల దిలీప్ , ఎండి హుస్సేన్ ,వీసం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## డబిల్ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా: సర్పంచ్

**సర్పంచ్‌గా గెలిచిన వెంటనే వాటర్ సమస్యను పరిష్కారం చేసిన డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య**

**మహేశ్వరం, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం మండలం డబిల్ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య, అన్నారు. ఈ సందర్భంగా డబిల్‌గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య, మాట్లాడుతూ నేను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా వాటర్ సమస్య తీరుస్తానని చెప్పాను.

ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో వాటర్ సమస్య కోసం బోరు వేసి నేటి సమస్య కోసం పరిష్కారం చేయడం జరిగిందని అదేవిధంగా త్రాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటుచేసి సోమవారం నాడు ప్రారంభిస్తారని సర్పంచ్ తెలిపారు. డబిల్ గూడ గ్రామం నుండి మాన్ సాన్ పల్లి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని సర్పంచ్ తెలిపారు.

ప్రజలు నాకు అవకాశం ఇచ్చి గెలిపించినందుకు వారికి పేరుపేరునా పాదాభివందనం తెలుపుకుంటూ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ప్రజలు నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం చేస్తానని సర్పంచ్ తెలిపారు. డబిల్ గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని సర్పంచ్ యాదమ్మ యాదయ్య అన్నారు.

గ్రామ ప్రజల, పెద్దల, యువకుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ అన్నారు. నేను చేసే అభివృద్ధికి ప్రజలు గ్రామ పెద్దలు సహకరించాలని సర్పంచ్ కోరారు.

# రామచంద్రగూడ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేస్తా..

**సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు**

**- సర్పంచ్ దేవి తౌవుర్య నాయక్**

**మహేశ్వరం, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని రామచంద్రగూడ గ్రామ సర్పంచ్ దేవి తవుర్య నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేను సర్పంచ్‌గా గెలిచిన వెంబడే డ్రైనేజ్ పనులు ప్రారంభించారు, సర్పంచ్ తనయుడైన దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజ్ సమస్య లేకుండా చేస్తానని అలాగే రోడ్లు వీధిలైట్లు సీసీ కెమెరాలు వృద్ధులకు పింఛన్ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇంట్లో ఇలాంటి సమస్యలు వెంబడి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు మా అమ్మ పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము



చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని రామచంద్రగూడ గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా .గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ ఉప సర్పంచ్ ఆంగోత్ భాస్కర్ నాయక్, తెలిపారు . ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు. అంగూర్ కమ్లి సేవియా నాయక్. ఆంగోత్ సబిత రఘునాయక్. కాట్రవత్ రమేష్ నాయక్. కాట్రావత్ సుజాత భాస్కర్ నాయక్. రత్లవత్ వాలి గోపాల్ నాయక్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## జువ్వాడి కృష్ణారావుకి స్వదేశాగమన శుభాకాంక్షలు

**యూత్ కాంగ్రెస్ ముహమ్మద్ నసీర్**


**కోరుట్ల, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** జువ్వాడి కృష్ణారావుకి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ అధికారం పదవి అనే పదాల గురించి ఆలోచన లేని ప్రజాసేవ కులు, మాజీ మంత్రి దివంగత జువ్వాడి రత్నాకర్ రావు ఆశయ సాధన కోసం ప్రతి నిత్యం కృషి చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు స్వల్ప విరామనిమిత్తం కుటుంబ సమేతంగా యూఏఈ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే.. నాలుగు రోజుల విదేశీ పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని విచ్చేసిన జువ్వాడి కృష్ణారావు ఆయన కుటుంబసభ్యులకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముహమ్మద్ నసీర్ స్వాగతం పలికి శాలువతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు..

## మోటకొండూర్ సర్పంచ్‌ను సన్మానించిన వైద్య సిబ్బంది

**డ్రై డే -ఫ్రైడేలో భాగంగా పలు వార్డుల సందర్శన**

**మండల వైద్యాదికారి డాక్టర్ కట్ట విజయ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య:** యాదాద్రి జిల్లా మోటకొండూర్‌లో డ్రై డే -ఫ్రైడే లో భాగంగా సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యులు జూకంటి మధు, ఆలేటి ఉమేష్,గ్రామ సెక్రెటరీ సంతోష్ లు గ్రామంలోని పలు వీదులను సందర్శించి పి హెచ్ సి ని సందర్శించారు. పిహెచ్‌సిలో కావాల్సిన వసతుల గూర్చి డాక్టర్ విజయ్‌ను అడిగి తెలుసుకున్నారు.



మెయిన్ రోడ్ నుంచి పి హెచ్ సి వరకు సి సి రోడ్డు, నైట్ వాచ్మెన్ అవసరం ఉందని తెలుపగా తన వంతు ప్రయత్నం చేస్తానని, పేషంట్లకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని డాక్టర్ విజయ్ ను,వైద్య సిబ్బందిని కోరారు.అనంతరం నూతన సర్పంచ్‌ను పి హెచ్ సి సిబ్బంది మండల వైద్యాదికారి డాక్టర్ కట్ట విజయ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, హెచ్ ఈ ఓ నరసింహ,నర్సింగ్ ఆఫీసర్ కవిత,ఎల్టి సురేష్, ఎల్డిసి సందీప్, ఆశా కార్య కర్తలు కవిత, జ్యోతి,ఐలమ్మ, మహాలక్ష్మి ఆయా జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకేట్‌గా నాంచారిపేట గంధమల్ల కరుణాకర్

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :** మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన గంధమల్ల కరుణాకర్ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ గా ప్రమాణ స్వీకారం చేశారు .మారు మూల గ్రామం నుంచి ప్రస్తావనాన్ని ప్రారంభించి క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి న్యాయశాఖలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో అడ్వకేట్‌గా చేరారు. న్యాయవిద్యను హైదరాబాద్ లోనిఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో



పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలువురు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వారికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన జనార్దన్ రెడ్డి

**మోత్కూరు, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్ రావులను శుక్రవారం నాడు పూల బోకే అందించి మర్యాదపూర్వ కంగా కలిసినట్లు మండల ఎం.పీ.ఓ పైళ్ల జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



అదేవిధంగా జిల్లాలో నిరుపేద కుటుంబాల విద్యార్థులకు 100 నోట్ బుక్స్ 150 పెన్సిల్ లు అందజేశానని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, కలెక్టర్ లకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## మోత్కూరు మున్సిపల్ ఓటర్లు మహిళలదే పైచేయి

**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 12 వార్డులకు గాను మహిళలు 7299 పురుషులు 7117 మంది మొత్తం 14,416 మంది ఓటర్లు ఉన్నారని మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ జాబితాను తమ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రదర్శించామని ఏమైనా అభ్యత అభ్యంతరాలు ఉంటే తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని అన్నారు.

## నేడు సావిత్రి భాయి పూలే జయంతి.

**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** దేశంలో మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసి ఎంతోమంది మహిళలకు చదువులు నేర్పించిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే జయంతిని ఈనెల 3 సాయంత్రం 5 గంటల ప్రాంతంలో స్థానిక గ్రంథాలయం ఆవరణంలో ప్రజాభారతి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బోళ్ల హన్మంత్ , బయ్యని వెంకటేశ్వర్లు శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు.

### బీర్ల ఫౌండేషన్ చైర్మన్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు
## తెలిపిన మాటూరు సర్పంచ్ జన్నె సిద్దులు

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య:** బిర్ల ఫౌండేషన్ సేవలు ఆలేరు నియోజవర్గం వ్యాప్తంగా ఎన్నో సేవలు చేశాయని మోటకొండూరు మండల మాటూరు సర్పంచ్ జన్నే సిద్దులు అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా బిర్ల ఫౌండేషన్ ఛైర్మెన్ బిర్ల అనిత నీ వారు



మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిర్ల అనిత సర్పంచ్ సిద్దులు నీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

### మృతురాలి కుటుంబానికి
## ఆర్థిక సహాయం అందజేత

**రామన్నపేట, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని రామన్నపేట మండల పరిధిలోని పల్లివాడ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల మల్లేష్,




మాజీ సర్పంచ్ కడారి సత్తయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన బైకాని సరిత అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని గ్రామ శాఖ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సరిత కుటుంబానికి గ్రామ శాఖ ఆధ్వర్యంలో 80 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి నరసింహ, దూది మెట్ల లింగస్వామి. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్, నాంపల్లి ఉమా రాజశేఖర్, దుర్గేష్, సైదులు, కిరణ్, నరసింహ, మహేష్, అశోక్, నరేష్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

**మోత్కూరు, జనవరి 02(వార్తా వేదిక సూర్య):** 2026 నూతన సంవత్సరంలో విద్యార్థుల జీవితాల్లో మంచి చదువులు అందించాలని, వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేదుకు విద్యార్థుల తల్లిదండ్రులను పాలడుగు సర్పంచ్ అంతటి భగవంత్ కోరారు. శుక్రవారం నాడు మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పాలడుగులో నూతన సంవత్సర వేడుకలల్లో




ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో, ఉపసర్పంచ్ దడిపల్లి సైదులు, ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటగిరి, విజయ, ప్రశాంతి, రాములు విద్యార్థులు పాల్గొన్నారు.



### బాబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూరు (ఎం), జనవరి 02 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బిర్ల ఐలయ్య స్ఫూర్తితో ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పెద్దల చేయూత "అందరూ బాగుండాలి అందులో మేముండాలి"అనే ఆలోచన నుండి నూతనంగా స్థాపించబడిన బాబీ ఫౌండేషన్ సంస్థ అధ్వర్యంలో ఇందిరా నగర్ కాలనీ లో వేముల సాలమ్మ స్వర్గస్థులైనందున భాభి ఫౌండేషన్ సంస్థ చైర్మన్ కూరెళ్ల అనిత,12వ వార్డు మెంబర్ కూరెళ్ళ అనిల్ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ కష్టం వచ్చిన బాబీ ఫౌండేషన్ సంస్థ తర్పున మెము అండగా ఉంటామని భరోసానిచ్చారు, ఈ కార్యక్రమంలో బాబీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఉగ్గే నరేష్, కాంగ్రెస్ పార్టీ పెద్దలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మత్స్యశాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ వేముల లావణ్య, నరసింగరావు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగాని కిరణ్, గట్టు శ్రీను, బద్దుల రాములు, నాగయ్య, డబ్బేటి రాము, వేముల వెంకటేష్, గట్టు నరసింహ, ఎండి మజీద్, గట్టు శేఖర్, బద్దుల వెంకటేష్, మల్లయ్య, ఎల్లయ్య, శంకరయ్య, కొంగరి విద్యాసాగర్, మామిడి అనిల్, వేముల సురేష్, సూరారం శ్రీకాంత్, బొడ్డు ప్రభాకర్, బద్దుల లక్ష్మణ్, వేముల నవీన్, అర్జున్, అజయ్, దుర్గాప్రసాద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు**

**మహేశ్వరం, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** 2026 నూతన సంవత్సరం గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరికొండ పాండు మాట్లాడుతూ కందుకూరు గ్రామ ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ అనుకున్న పనులు జరగాలని అంతా మంచి జరగాలని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ పండు కోరారు.కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త అవకా శాలు, సుఖసంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించా రు. కందుకూరు గ్రామంలో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తూ, రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు మేలు చేకూరే విధంగా ప్రజా ప్రభుత్వం అమలు





చేస్తున్న సంక్షేమ పథకాలు 2026లో మరింత ఫలప్రదంగా కొనసాగాలని అన్నారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.
కందుకూరు గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం, ఆశీస్సులు ఎల్లప్పుడూ కావాలని కోరారు. 2026 నూతన సంవత్సరం కందుకూరు ప్రజలందరికీ శాంతి, ప్రగతి, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# స్పీకర్ గారికి సభ నడపటం రావడం లేదు

**గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కచ్చిగాళ్ల మధు**

**గుండాల, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ జరిగే పద్ధతి చాలా గందరగోళంగా ఉంది.గుండాల మండల బిఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కచ్చిగాళ్ల మధు మాట్లాడుతూ స్పీకర్ మాట్లాడే పద్ధతి అస్సలు బాగాలేదు. "ముఖ్యమంత్రి గారిని విమర్శిస్తే ప్రతిపక్షాలకు మైకు ఇవ్వను" అని చెప్పటం రాజ్యాంగ విరుద్ధం. ప్రతిపక్షాలు అసెంబ్లీకి వచ్చేది ప్రజల పక్షాన పోరాడటానికి కానీ, ముఖ్యమంత్రి



గారిని పొగడటానికి కాదు అని స్పీకర్ గుర్తుపెట్టుకోవాలి. ప్రధాన ప్రతిపక్షం గొంతు నొక్కడం అంటే ప్రజల గొంతు నొక్కటమే. మూసి కంపు కంటే ముఖ్యమంత్రి గారి మాటల కంటే ఎక్కువగా ఉంది మూసి ప్రక్షాళన కంటే ముందు ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్‌తో ప్రక్షాళన చేయాలి. స్పీకర్ గారు ఇప్పటికైనా అసెంబ్లీ రూల్స్ చదువుకొని, ప్రతిపక్షాలకు ఉన్నటువంటి హక్కు లను కాలరాయకుండా మెలగాలి. స్పీకర్ అంటే ప్రతిపక్షాలకు అధికారపక్షాలకు సమానంగా అవకాశాలు ఇవ్వాలి. నిష్పక్షపాతంగా వ్యవహరిం చాలి. పక్షపాత ధోరణి వీడాలి. చేతకాకపోతే స్పీకర్ పదవి రాజీనామ చేయాలి అని అన్నారు.

### గట్టుపల్లి గ్రామ ప్రజలకు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**గట్టుపల్లి సర్పంచ్ ఎర్ర శంకరయ్య**

**సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు**

**మహేశ్వరం, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని గట్టుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర శంకరయ్య అన్నారు. ఈ ఆయన మాట్లాడుతూ మా గ్రామంలో ఏ సమస్య ఉన్న ముఖ్యంగా అండర్ డ్రైనేజ్. వీధిలైట్లు. సి సి రోడ్లు. పింఛన్లు. ఇందిరమ్మ ఇండ్లు. ప్రతి ఒక్క సమస్య ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని గ్రామంలో అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి




ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే నా లక్ష్యంగా పనిచేస్తానని అలాగే గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తూ అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ ఎర్ర శంకరయ్య, తెలిపారు.

### ఎంపిపిఎస్ ఆర్కేపురం ప్రభుత్వ పాఠశాలలో
## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సికింద్రాబాద్, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** మండల ప్రజా పరిషత్ ఎంపిపిఎస్ ఆర్కేపురం ప్రభుత్వ పాఠశాలలోని శుక్రవారం స్థానిక హెడ్ మాస్టర్ బి.కల్పన ఆధ్వర్యంలో ఘనంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ బి.కల్పన మాట్లాడుతూ... ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం ఆనందం కలిగి అనుకున్న విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఎస్జిటీ సయ్యద్ రూహి, టి.వర్షా తదితరులున్నారు.





## రాష్ట్ర షూటింగ్ బాల్ ఛాంపియన్ పోటీల్లో యాదాద్రి జిల్లా జట్టు విజయం

**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర 44వ స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్ పోటీలు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో అన్నారం షరీఫ్ గ్రామంలోని మోడల్ పాఠశాలలో ఇటీవల జరిగిన షూటింగ్ బాల్ ఛాంపియన్ యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు పురుషుల విభాగంలో ప్రథమ శ్రేణిలో ఘన విజయం సాధించారని ఆ షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మోత్కూరు మానస రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూరు యాదయ్య శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో చక్కటి క్రీడా కనబర్చి రాష్ట్ర ఉత్తమ క్రీడాకారులుగా భాను సాయి గణేష్ ఎంపిక పట్ల ఆ షూటింగ్ బాల్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.

## ఈనెల 4 నుంచి 16 వరకు పొడిచేడులో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు. .

**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 4 నుంచి 16 వరకు మండలంలోని పొడిచేడు గ్రామంలో పొడిచేడు క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓర్సు అనిల్ కుమార్, జిట్టా బాను ప్రకాష్, జిట్ట ఉదయ్ , సలిగంజి నవీన్ లు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడోత్సవాలలో పాల్గొన్న క్రీడాకారులు ఎంట్రీ ఫీజు 600 రూపాయలు ఈ నెల 3వరకు చెల్లించాలని కోరారు. ఈక్రీడలల్లో విజయం సాధించే క్రీడాకారులకు మొదటి బహుమతి 20,000, షీల్డ్ రెండో బహుమతి 15000, షీల్డ్ మూడో బహుమతి 10,000 షీల్డ్ లతో పాటు ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ , బెస్ట్ బ్యాట్ మెన్ బెస్ట్ బౌలర్ బెస్ట్ ఫిల్డర్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఏబి బర్ధన్‌కు ఘన నివాళి

**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** దేశ ప్రజల కోసం నిరంతరం అనేక ఉద్యమాలు నిర్వహించిన సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి (దివంగత) ఏబీ బర్ధన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య




పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఏబి బర్ధన్ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


ఈ కార్యక్రమంలో సిపిఐ మోత్కూరు, అడ్డగూడూరు మండల కార్యదర్శులు అన్నెపు వెంకట్, రేఖల శ్రీనివాస్, మండల సిపిఐ నాయకులు చాపల అంజయ్య, పులకరపు మల్లేశం, కందుకూరి వెంకన్న, పోచం కన్నయ్య, మొగుళ్ల శేఖర్ రెడ్డి, చేడే నగేష్ , కొమ్ము రాములు, బొనుగ సుదర్శన్ రెడ్డి, చేడే సుందరయ్య, దొండ ఎల్లయ్య, గొలుసుల యాదగిరి, పెండెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శం "ఆ" ఉపాధ్యాయుడు


**మోత్కూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కల్గిన ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన బోధన జరుగుతుందని ఆ ఉపాధ్యాయుడు"కు తెలుసు. అందుకే తన ముగ్గురు పిల్లలను మోత్కూరు ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఎర్ర శంకర్ శుక్రవారం నాడు తన ముగ్గురు కూతుళ్లను ప్రభుత్వ బడిలో చేర్పించి అందరికి ఆదర్శప్రాయంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతామని విద్య పరంగా నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుగుల రాములు, మల్లేశం, సౌజన్య ,లలిత కొండగడప ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూరు (ఎం), జనవరి 02 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆత్మకూరు భువనగిరి ప్రధాన రహదారి పై గుంతలమయంగా మారిన రోడ్డుని



ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ చొరవతో గ్రామపంచాయతీ సిబ్బంది సిమెంట్ కంకరతో మరమ్మత్తులు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేసినందుకు గ్రామ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.




## నేడు మల్లపూరాజుపెల్లిలో ఐదవ మౌలాలి దర్గా ఉరుసు

**నాంపల్లి, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం మల్లపూరాజుపల్లి గ్రామంలో ఐదవ మౌలాలి దర్గా ఉరుసు జరుగుతున్నది నేడు రాత్రి 11 గంటల నుండి దర్గా మొత్తావలి లక్ష్మణ్ స్వామి గారిచే దేవుని గంధం ఒంటెపై వచ్చి తెల్లవారుజామున 5 గంటల వరకు జరుపబడును నాలుగు తారీకు నాడు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుంది 5వ తారీఖు దీపారాధనలు అనగా కందూర్‌లో మొక్కుబడులు చెల్లించబడును గ్రామ ప్రజలు మరియు భక్త బృందం తెలియజేస్తున్నారు.

## స్నేహితుడి కుటుంబానికి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

**నల్లగొండ,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** చిట్యాల పట్టణానికి చెందిన గుంటోజు వెంకన్న చారి ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల ఆయనతో కలిసి చదువుకున్న స్నేహితులు తీవ్ర




గ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో చిట్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1995?96 విద్యాసంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం మృతుడి నివాసానికి చేరుకుని భార్య పద్మ, కుమారుడు వంశీని పరామర్శించారు.

ఈ సందర్భంగా మృతుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, తమ వంతు సహాయంగా పూర్వ విద్యార్థులు సేకరించిన మొత్తం రూ.26,000 నగదు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనుకోని విధంగా కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను తట్టుకునేందుకు ఈ సహాయం కొంతైనా ఉపశమనంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**గట్టుప్పల, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓఆఖీ(జూం) చైర్మన్ క్లబ్ నెంబర్ కర్నాటి రాము ప్రచురించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జమిందార్ వెంకటే




శ్వర్లు, కానిస్టేబుళ్లు సుదర్శన్, సత్యనారాయణ,ఝాన్సీ, వార్డు సభ్యులు శంకరయ్య, శివ, వెంకటేశం గౌడ్, సైదులు పాల్గొన్నారు.

## లింగోటంలో అభివృద్ధి పనుల సర్పంచ్ విజిత ప్రభాకర్ రెడ్డి

### - ఇందిరమ్మ చీరల పంపిణీ

**నాంపల్లి, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పలు అభివృద్ధి పనులు ప్రారంభం చేశారు గ్రామంలోని మౌలిక వసతుల కల్పనతో పాటు, నిలిచిపోయిన సంక్షేమ పథకాల పంపిణీపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించారు గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టి మరియు



అనవసరంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే పనులను ఈరోజు ప్రారంభించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల వ్యాప్తి చెందకుండా, గ్రామం పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో వాష్ రూమ్స్ (మరుగుదొడ్లు) లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి గుర్తించారు.

విద్యార్థుల ఆరోగ్యం మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, తక్షణమే వాష్ రూమ్స్ నిర్మాణ పనులను ప్రారంభించారు. దీనిపై పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గత కొద్ది రోజులుగా ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన 'ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా తిరిగి ప్రారంభించారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం అందించే ఈ కానుక అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డి శ్రీను, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పొగమంచుతో ప్రమాదాల ముప్పు

### వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** జిల్లాలో చలికాలం నేపథ్యంలో ఉదయం, రాత్రి వేళల్లో ఏర్పడే పొగమంచు (ఫాగ్) కారణంగా రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులకు స్పష్టత తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. పొగమంచు వల్ల రోడ్డు పై వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా కనిపించవు. ముందు లేదా ఆగి ఉన్న వాహనాల మధ్య దూరాన్ని అంచనా వేయడం కష్టమవుతుంది. అయితే డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు ఈ క్రింది సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ గమ్యస్థానాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు.

1 గమ్యస్థానానికి వెళ్లే సమయంలో కొద్దిగా ముందుగానే బయలుదేరాలి. పొగమంచు కారణంగా ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే బయలుదేరితే తొందర పాటు డ్రైవింగ్ నివారించవచ్చు.

2. అతివేగం మరియు ఓవర్‌టేకింగ్‌కు దూరంగా ఉండాలి. ముందున్న వాహనాలు సరిగా కనిపించకపోవడం వల్ల వేగంగా వెళ్లడం లేదా ఓవర్‌టేకింగ్ చేయడం ప్రమాదకరం.
3. లో బీమ్ లైట్లను మాత్రమే ఉపయోగించాలి. హై బీమ్ లైట్ల వల్ల కాంతి పొగమంచులో ప్రతిఫలించి చూపు మరింత తగ్గుతుంది. లో బీమ్ లేదా ఫాగ్ లైట్లు ఉన్నచో వాటిని ఉపయోగించాలి.
4. ముందు వాహనానికి తగిన సురక్షిత దూరాన్ని పాటించాలి. ముందున్న వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేస్తే ఢీకొట్టే ప్రమాదాన్ని నివారించవచ్చు.
5. నిర్దేశిత లేన్‌లలోనే వాహనం నడపాలి. లేన్ క్రమశిక్షణ పాటించకపోతే ముందున్న వాహనాల కదలికను అంచనా వేయడం కష్టం అవుతుంది.
6. వాహనం నడిపేటప్పుడు కిటికీ అద్దాలను కొద్దిగా దించాలి. దీనివల్ల పొగమంచు ఒకేచోట కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నమై డ్రైవర్‌కు స్పష్టత పెరుగుతుంది.
7. పొగమంచు తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో అవసరమైతే వాహనాన్ని ఆపి తర్వాత కొనసాగించాలి. ముందున్న వాహనాలు లేదా రోడ్డు స్పష్టంగా కనిపించకపోతే ప్రయాణం కొనసాగించకూడదు.



8. ముందు మరియు వెనుక అద్దాలను శుభ్రంగా ఉంచుకోవాలి. వైపర్లు, డీ-ఫ్రాస్టర్లను అవసరానికి అనుగుణంగా ఉపయోగిస్తూ అద్దాలు క్లియర్‌గా ఉంచాలి.
9. ఇండికేటర్లను ముందుగానే ఉపయోగించాలి. మీరు ఎటువైపు మలుపు తీసుకుంటున్నారో వెనుక వాహనదారులకు ముందుగా తెలియజేయాలి.
10. సడన్ బ్రేకింగ్‌కు దూరంగా ఉండాలి. చలికాలంలో రోడ్లు తడిగా ఉండటం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది. బ్రేక్‌లను నెమ్మదిగా ఉపయోగించాలి.

చలికాలంలో ప్రతి వాహనదారు అప్రమత్తంగా ఉండి, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి

### - నాంపల్లి నూతన సర్పంచులు

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి

**నాంపల్లి, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన అందించిన స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యులకు సైతం రాజ్యాధికారం దక్కుతోందని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తామని, వివక్షకు




తావులేకుండా గ్రామాలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతా మని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్య, వైద్యం మరియు మౌలిక వసతుల కల్పనలో పారదర్శకత పాటిస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి ఎన్నికైన నూతన సర్పంచులు కాల కొండ దుర్గయ్య, ఏరెడ్ల నారాయణరెడ్డి, మల్లెపెల్లి శ్రీనివాస్ రెడ్డి, నేనవత్ చందు, ముమ్మడి కృష్ణారెడ్డి, జంపాల సైదులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాంపల్లిలో నూతన సర్పంచులకు ఘన సన్మానం

### మండలం పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మ, ఎం.ఆర్.ఓ గూగులోతు దేవాసింగ్

### - మండల విద్యా అధికారి కే. మల్లికార్జున

**నాంపల్లి, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** నాంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం శుక్రవారం కోలాహలంగా మారింది. మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అధికారులు మరియు మండల యంత్రాంగం తరపున ఘనంగా సన్మాన చేశారు.

ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల సర్పంచ్‌తో పాటు, మండల పరిధిలోని ఉన్న గ్రామాల సర్పంచులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో రామకృష్ణ శర్మ మరియు ఇతర శాఖల అధికారులు కలిసి సాదరంగా ఆహ్వానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అధికారులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామాల అభి




వృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మరియు గ్రామాల మౌలిక వసతుల కల్పనలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య



సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మండలంలోని ఉన్న గ్రామాల అభివృద్ధికి తాము పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా అధికారులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు చురుకుగా వ్యవహరించాలి

**నల్లగొండ,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** రెవిన్యూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి ఆయన శుక్రవారం తన చాంబర్లో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారుల పాత్ర ముఖ్యమని, ముఖ్యంగా ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ఖచ్చితమైన పరిష్కారం ఉండాలని, తరచు వచ్చే ఫిర్యాదులు తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా, పిర్యాదుదారుకు రాశీదు ఇవ్వాలని,ఫిర్యాదుల రిజిస్టర్లు, అన్ని వివరాలు కచ్చితంగా నిర్వహించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సం క్షేమ పథకాల అమలులో అవసర సమయాలలో రెవెన్యూ అధికారులు పూర్తిగా భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రతినెల తప్పనిసరిగా తహసిల్దార్ ల సమావేశాన్ని నిర్వహించడం



జరుగుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి ,పౌరసరఫరాలు తదితర అంశాలపై సమీక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే.



శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి,దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి తదితరులు ఉన్నారు.

# జనవరి 5,6,7 తేదీలలో వరంగల్‌లో జరిగే పిడిఎస్‌యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## నకిరేకల్‌లో పిడిఎస్‌యూ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ ) రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7 తేదీలలో వరంగల్ లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు పోలె పవన్, పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలో పిడిఎస్ యూ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా పోలె పవన్ మాట్లాడుతూ పిడిఎస్ యూ విద్యార్థి సమస్యల పరిష్కారంకై అహర్నిశలు కొట్లాడుతుందని అన్నారు. రాష్ట్రంలో 1972లో ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డి నాయకత్వంలో పిడిఎస్‌యూ ఆవిర్భావం జరిగిందని, నాటి నుండి నేటి వరకు విద్యార్థి హక్కుల కోసం, సామజిక, రాజకీయ పరిణామాలపై అలుపెరుగని




పోరాటం చేస్తుందని అన్నారు. అనేక నిర్భందాలు, అరెస్టులు,చిత్రహింసలను ఎదుర్కొని మొక్కవోణీ ధైర్యంతో బలమైన సంస్థగా దేశవ్యాప్తంగా నిర్మాణం చెందిందని అన్నారు. జేసీఎస్ ప్రసాద్, శ్రీహరి, రంగవల్లి, సాంబయ్య, వరహాలు, కోలా శంకర్, మారోజు వీరన్న, రంగవల్లి, లాంటి అనేక మందిని రాజ్యం, కిరాయి గుండాల చే హత్య చేయబడినా పిడిఎస్ యూ నిర్మాణం ఆగలేదని అన్నారు. 50 ఏండ్ల పిడిఎస్ యూ ఉద్యమ ప్రస్థానంలో అనేక విజయాలను సాధించిందని అన్నారు. గత ఉద్యమాలను సమీక్షించుకోని భవిష్యత్ పోరాట కర్తవ్యలను రూపొదించుకోవడానికి మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ విద్యార్థినీలు ఆర్. స్వాతి, ఎం. ప్రవళిక, డి. మంజుల, ఐ. రేణుక, కె. మాదవి, పి. సుజాత, వి. ప్రశాంతి, లలిత, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్**

చౌటుప్పల్, జనవరి 2 (వార్త వేదిక సూర్య): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసే గెలిపించాలని మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ అన్నారు శుక్రవారం చౌటుప్పల్ లకారం క్యాంప్ కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యక ర్తలు పని చేస్తూ చౌటుప్పల్ పురపాలిక పరిధిలోని 20 వార్డుల్లో పార్టీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యా, పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిథులు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా ఫిషరీస్ చైర్మన్ పాశం సంజయ్ బాబు,చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, తిరుపతి రవీందర్, బొంగు జంగయ్య గౌడ్, మొగుదల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి కొయ్యల సైదులు, బాబా షరీఫ్, హను భాయ్, బొబ్బిళ్ళ మురళి, చెన్నగోని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

**లేబర్ కోడ్స్, విబిజి రాంజీ,విద్యుత్ సవరణ చట్టాలు రద్దయ్యే వరకు పోరాటాలు ఆగవు.**

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య**




నల్లగొండ,జనవరి 02 (వార్తా వేదిక సూర్య): నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం రైతాంగం సిద్ధం కావాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ లు పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలోని సుందరయ్య భవన్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం కత్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం 3 వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వామపక్షాల మద్దతు తో 2005లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో పేదలు పొట్టలు కొట్టే విధంగా విబిజి రాంజీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్య అన్నారు.మోడీ సర్కార్ కనీస మద్దతు ధరల చట్టం చేయకపోగా విద్యుత్ సవరణ బిల్లు పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజలపై భారం పడేవిధంగా కొత్త చట్టం తెచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ సహజ వనరులను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి విదానంగా మారిందని.ఈ విధానాల పైన పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రైతు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ లో భాగంగా ఈనెల 8 నుండి 13 వరకు జీపు జాతల ద్వార గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. జనవరి 19న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపైన ఇప్పుడు తెచ్చిన చట్టాల పైన నల్లగొండలో నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె బషీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జటావత్ రవి నాయక్, దుబ్బ రామచంద్రయ్య, దైద శ్రీను, కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, వేములకొండ పుల్లయ్య, వనమాల కామేష్, కారంపూడి ధనమ్మ, రేవెల్లి వెంకటేశ్వర్లు,పల్లపు ఇద్దయ్య, కోరే రమేష్, జగదీష్,బని చాంద్ పాషా, లచ్చిరెడ్డి, దుబ్బ కొండలు, శ్రీనివాస్, పొదిల వెంకన్న, రమావత్ దేశీయ నాయక్, శ్రీరామ నాయక్, వెంకటేశ్వర్లు సర్వయ్య, చిట్టి, గోవిందరావు, వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు పల్లగొల్ల అశోక్ యాదవ్ జన్మదిన వేడుకలు

మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 02 (వార్తా వేదిక సూర్య): మండల పరిధిలోని హిమాయత్ నగర్ మున్సిపాలిటీ కి చెందిన కాంగ్రెస్ నాయకుడు పల్లగొల్ల అశోక్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా హిమాయత్ నగర్ చౌరస్తాలో ఆయన క్రికెట్ గ్రౌండ్లో జన్మ దిన వేడుకను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా అందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనం తరం శాలువా బొకేతో సన్మానించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు వారు మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆశీస్సులు భ్రమరాంబ మల్లికార్జున స్వామి మీపై ఎల్లప్పుడూ ఉండాలని అన్ని రంగాలలో అంచలంచులగా ఎదగాలని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో మాజీ పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ దర్గా మహేందర్ , బీఆర్ఎస్ సీనియర్ బీసీ సెల్ అధ్యక్షుడు బి ,చెన్నయ్య యాదవ్,. ఎఫ్ సి ఎస్ టోల్ కట్ట రామచందర్ ముదిరాజ్,ఎఫ్ సి ఎస్, డైరెక్టర్ చిలుకూరు జొన్నాడ యాదగిరి, చిలుకూరు బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఉరెడి నరసింహ ముదిరాజ్, బతక్క రమేష్ యాదవ్, తూర్పు సత్యనారాయణ రెడ్డి మొయినాబాద్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.





# రాజేంద్రనగర్ పూల పరిశోధన కేంద్రంలో చామంతి సాగుపై అవగాహన సదస్సు

**- 120 అధిక దిగుబడి రకాల ప్రదర్శన**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 02 (వార్తా వేదిక సూర్య): శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని పూల పరిశోధన స్థానం, రాజేంద్రనగర్‌లో "చామంతి సాగుపై అవగాహన సదస్సు మరియు క్షేత్ర సందర్శన కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి సేకరించిన అధిక దిగుబడినిచ్చే 120 రకాల చామంతి జాతులను రైతులకు ప్రదర్శించారు. చామంతి సాగులో శాస్త్రీయ పద్ధతులు, నిర్దేశిత మోతాదులో ఎరువుల వినియోగం, సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత, అలాగే సేంద్రీయ పద్ధతిలో చామంతి సాగు చేసే విధానాలపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మధ్య పొడవు కాండాలు కలిగి విడి పూలకు, కుండి మొక్కల పెంపకానికి అనువైన చామంతి రకాలపై వివరించారు. పరిశోధన కేంద్రంలో చేపట్టిన తాజా పరిశోధన ఫలితాలను రైతులకు ప్రదర్శించి, వాటి ద్వారా అధిక ఆదాయం పొందే మార్గాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి, తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు శ్రీమతి భవాని రెడ్డి, రిజిస్ట్రార్ ఏ. భగవాన్, పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ టి. సురేష్ కుమార్, జోనల్ హెడ్ డాక్టర్ అనిత, స్థానిక ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రశాంత్, ఎస్టేట్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీ సురేష్, పూల పరిశోధన సంస్థ హెడ్ డాక్టర్ జ్యోతి, శాస్త్రవేత్తలు డాక్టర్ సల్మా, డాక్టర్ గౌతమి, ఉద్యాన అధికారి కీర్తి పాల్గొన్నారు.

# కురుమ పొదుపు సంఘం వ్యవస్థాపకులు ఆడికే మైసయ్య 31వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఆడికే మహేందర్

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 02 (వార్తా వేదిక సూర్య): మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో లక్ష్మిగూడ కురుమ పొదుపు సంఘం వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త కీర్తిశేషులు ఆడికే మైసయ్య 31వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కుమారస్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆడికే మహేందర్ మైసయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆడికే మహేందర్ మాట్లాడుతూ.. ఆడికే మైసయ్య ఆనాడు కురుమ సంఘం బలోపేతం కోసం, పొదుపు సంఘం స్థాపన ద్వారా కుల బాంధవుల ఆర్థిక పురోభివృద్ధి కోసం చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, సమాజ సేవలో తమ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం సంఘం అధ్యక్షులు శీలం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు శ్రీశైలం శ్రీరాములు శ్రీనివాస్ ఎం ప్రభాకర్ ఆడికే రాజు కే ప్రవీణ్ గోవర్ధన్ సంతోష్ ఏ అర్జున్ ఎస్ సురేష్ జి శ్రావణ్ గౌరిగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప

చౌటుప్పల్, జనవరి 2 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద వితరణ శుక్రవారం అయ్యప్ప దీక్ష పరులకు దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా రమాదేవి దంపతులు తమ వివాహ వార్షికోత్సవ సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మరియు గుండు శ్రీశైలం స్వామి మరియు బాజ మల్లేశం దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ధాతలకు సన్మానం నిర్వహించి వేద ఆశీర్వాదం చేయడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి కోశాధికారి అంతటి రామ గౌడ్ స్వామి, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, మంచి కంటి ప్రమీల గుప్త, దాచేపల్లి ప్రకాష్ గుప్తా లక్ష్మీ దంపతులు ఉప్పు ఆంజనేయులు, చౌటుప్పల్ పట్టణ ప్రముఖులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, పాలడుగు వెంకటేష్ గుప్తా, సోమవరపు సత్తయ్య గుప్తా, మంచి కంటి వెంకటేశ్వర్లు, గుప్తా భువనగిరి శ్రీనివాస్ గుప్తా , నాంపల్లి శ్రీనివాస్ నాంపల్లి రమేష్, తిరందాసు జగన్నాథం, వి ఎల్ కె శ్రీను, రాజేష్ స్వామి గురుస్వాములు డాక్టర్ అనిల్, ఉదయ్ స్వామి, సంపత్ స్వామి అఖిల్ స్వామి సందీప్ స్వామి కేతురాజ్ మహేష్ స్వామి, జిట్టా కృష్ణ దోర్నాల పాండు తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

# చాడలో అయ్యప్ప సన్నిధానానికి స్లాబ్ పనులు ప్రారంభం

**నిర్మాణం కోసం చాడ గ్రామవాసి ఈరగాని శ్రీనివాస్ గౌడ్ మిత్రులు కల్వకుర్తి పద్మ రామ్ ఆర్థిక సహకారం**

**దాతలకు కృతజ్ఞతలు తెలిపిన అయ్యప్ప స్వాములు**



మోటకొండూరు, జనవరి 02 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి గుడి సన్నిధాన నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులు ప్రారంభించారు.ఈ స్లాబ్ నిర్మాణానికి చాడ గ్రామ వాసి ఈరగాని శ్రీనివాస్ గౌడ్ మిత్రులు కల్వకుర్తి పద్మ రామ్ ఆర్థిక సహకారంతో స్లాబ్ నిర్మాణం పూర్తి చేశారు. స్లాబ్ నిర్మాణం మరియు చౌకోట్ దర్వాజలు వీటికొరకు మాకు ఆర్థిక సహాయం చేసిన పెద్దలు ఈరగాని శ్రీనివాస్ గౌడ్ వారి మిత్రులు కల్వకుర్తి పద్మా రాము చాడ అయ్యప్ప స్వాములు కృతజ్ఞతలు తెలిపారు.

# దావత్‌గూడ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ హనుమంత్ నాయక్**

**గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామస్తులతో పాలకవర్గం సమీక్ష సమావేశం**

మహేశ్వరం, జనవరి 02 (వార్తా వేదిక సూర్య): మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ దావత్ గూడా గ్రామపంచాయతీలో నూతనంగా గెలిచినటువంటి సర్పంచ్ ఏం.హనుమతు ఉప సర్పంచ్ ఆర్.తేజ నాయక్, వార్డు సభ్యులు ఎం. శ్రీను ఏ.కవిత ఆర్.చిట్టి బాలు నాయక్, ఎన్. సేవ్య వి, రవీందర్ నాయక్ ఎం. స్వామి అనిత వి.సంధ్య, అందరూ గ్రామ సమస్య పైన



గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో గ్రామస్తులు అందరూ పాల్గొని ఊర్లో ఉన్న సమస్యల గురించి గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్,కి వార్డు సభ్యులు అందరికి ఊర్లో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది. ఆ సమస్యలు అన్ని విన్న సర్పంచ్ ఉప సర్పంచ్ సమస్యను సాల్వ్ చేసే విధంగా ఊరి అభివృద్ధి కోసం అహర్నిశల కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# ఘనంగా కిరణ్ వర్మ జన్మదిన వేడుకలు

మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 02 (వార్తా వేదిక సూర్య): మండల పరిధిలోని చిలుకూరు గ్రామ సమీపంలో కిరణ్ వర్మ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువా బొకేతో సన్మానించారు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు వారు మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉండాలని అన్ని రంగాలలో అంచలంచుల గా ఎదగాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ దర్గా మహేందర్



, బీఆర్ఎస్ సీనియర్ బీసీ సెల్ అధ్యక్షుడు బి ,చెన్నయ్య యాదవ్,. ఎఫ్ సి ఎస్ టోల్ కట్ట రామచందర్ ముదిరాజ్,ఎఫ్ సి ఎస్, డైరెక్టర్ చిలుకూరు జొన్నాడ యాదగిరి, చిలుకూరు బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఉరెడి నరసింహ ముదిరాజ్, బతక్క రమేష్ యాదవ్, మొయినాబాద్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయంపై స్పష్టమైన విధానం ప్రకటించాలి

- శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): భూమిని మనం తల్లిగా పూజిస్తాం. అదే మట్టిలో పుడతాం, అదే మట్టిలో కలిసిపోతాం. అలాంటి తల్లిని మనమే కలుషితం చేస్తున్న పరిస్థితి ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలిలో ఆయన మాట్లా డుతూ, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసా యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాయని, కానీ తెలంగాణలో దీనిని పూర్తి స్థాయిలో అమలు చేయాల్సిన అత్యవసరం ఉందన్నారు .నెట్ జీరో లక్ష్యాలను సాధించాలంటే పెద్దఎత్తున సేంద్రియ వ్యవసాయ సంస్థలు, రైతు సమూహాలు పెరగాల్సిన అవసరం ఉందని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశం గర్వించేలా ధాన్యం ఉత్పత్తిలో ముందంజలో నిలిచిందని, దీనికి రైతుల కృషి అమూల్యమని ఆయన కొనియాడారు. అయితే సేంద్రియ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలంటే రైతులకు సేంద్రియ విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసే అంశంపై స్పష్టమైన విధానం అవసరమని చెప్పారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఎక్స్టెన్షన్ సర్వీసుల విషయంలో ప్రభుత్వం ఏం చేస్తుందో వెల్లడించాలని ప్రశ్నించారు. అలాగే కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామంలో నిర్మించిన రైతు వేదికలను సద్వినియోగం చేసుకొని సేంద్రియ వ్యవసాయ శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను శాసనమండలిలో స్పష్టంగా తెలియజేయాలని దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు.

# మూసీపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): గతంలో కాంగ్రెస్ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నా కేసీఆర్ అవకాశం ఇచ్చారు. అసెంబ్లీని గాంధీ భవన్ లా నడిపిస్తున్నారు. అసెంబ్లీని అసెంబ్లీలాగా నడిపిస్తేనే మేము సభలోకి వస్తాము. మా ఇష్టం ఉన్నట్లు చేసుకుంటామని వ్యవహరిస్తున్నారు. చరిత్రలో అనేక ప్రభుత్వాలను చూశాము. సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సలహాలు, సూచనలు ఇవ్వమని అంటారు.మరోవైపు బూతులు తిడతారు. మూసీ పైన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి.

# కవిత బిఆర్ఎస్‌లో ఉన్నదా?

- హరీష్‌రావును తిడితే కవితకు కోపం ఎందుకు రావడం లేదు?
- కేటీఆర్, హరీష్ రావులను ఉరితీసినా తప్పు లేదా?
- కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీ లాబీ చిట్ చాట్
- ఎమ్మెల్సీ కవిత కామెంట్స్‌పై మంత్రి కోమటి రెడ్డి స్పందన

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): కేసీఆర్ నిన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే...ఊరూరా తిరుగుతున్నావ్. కేసీఆర్‌ను ఉరితీసినా తప్పు లేదన్న దానికి రక్తం జరిగిపోయిందన్న కవిత... కేటీఆర్, హరీష్ రావు లను ఉరితీసినా తప్పు లేదా? కవిత చెప్పాలి. బిఆర్ఎస్ నేతలందరినీ కోట్ల రూపాయలు దోచు కున్నావ్ అని కవిత విమర్శిస్తుంది.

కేసీఆర్ సభకు రోజు వస్తే బిఆర్ఎస్ పుంజుకుంటుంది అని కవిత అంటుంది. కవిత బిఆర్ఎస్ లో ఉన్నదా అనే అనుమానం ఉంది. కేసీఆర్ ను తిడితే వస్తున్న కోపం హరీష్ రావును తిడితే కవితకు ఎందుకు రావడం లేదు? కవిత కన్ఫ్యూజన్ లో ఉంది. జనాల్ని కన్ఫ్యూజ్ చేస్తుంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ తప్పు అని కవిత ఒప్పుకుంది. సంతోషం.

బిఆర్ఎస్ హాయాంలో నల్లగొండ మంత్రి జిల్లా కు చేసిన అన్యాయం పై కవిత ప్రశ్నించాలి.



కవిత గత 10 ఏళ్లలో నల్గొండ లో జరిగిన మోసాలు పైన కూడా మాట్లాడితే బాగుంటుంది. నాకు మా తమ్ముడి మధ్య ఎటువంటి గొడవలు లేవు. నేను మంత్రి పదవి కోసం ఏరోజు పాకులాడలేదు. తెలంగాణ కోసం మంత్రి పదవి త్యాగం చేసా. సొంత రాష్ట్రంలోనే మంత్రి బాధ్యతలు తీసుకుంటా అని ఆనాడే చెప్పిన. నాకు ముఖ్యమంత్రి అంటే గౌరవం. ఆయనను ఏమన్నా అంటే ఖచ్చితంగా కౌంటర్ ఇస్తా. నాకు మంత్రి పదవి కావాలని ఎవరిని అడగలేదు.

# అక్కడ బాలకృష్ణ, లహరి ఎస్టేట్ హరిబాబు భూములున్నాయి

- దుర్గం చెరువు కబ్జా అనేది పూర్తిగా నిరాధారం
- దుర్గం చెరువు కబ్జా ఆరోపణలను ఖండించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చిట్ చాట్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): దుర్గం చెరువు కబ్జా అనేది పూర్తిగా నిరాధారం. నాపై కక్షతో పెట్టిన కేసు. హైకోర్టులో ఆక్షన్ పెడితే రెండెకరాలు కొన్నాం. అయితే తర్వాత చెల్లదని టిడిఆర్ ఇచ్చారు. తర్వాత దుర్గం చెరువు నిర్మాణం జరిగింది. బాలకృష్ణ, లహరి ఎస్టేట్ హరిబాబు భూములు పక్కనే ఉన్నాయి.ప్రైవేట్ పార్కింగ్ పెట్టినందుకు నాపై కేసు పెట్టారు.



దుర్గం చెరువులో నాకు భూమి లేదు. ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం. రోడ్డు మీద, చెట్ల కింద వెహికిల్ పార్కింగ్ చేసినందుకు కేసు పెట్టారు. అక్కడ ప్రభుత్వ భూమి కూడా లేదు. అక్కడ ప్రైవేట్ బస్సుల పార్కింగ్ చేస్తారు. అక్కడ ప్రభుత్వ భూమి గజం కూడా లేదు. అక్కడ నటుడు బాలకృష్ణ, లహరి ఎస్టేట్ హరిబాబు భూములు ఉన్నాయి. ఎవ్వరూ పర్సనల్ ఫిర్యాదు చేయలేదు. ఫిర్యాదులో హైడ్రా కనిపిస్తోంది.

కేసు సమాచారం మా సిబ్బందికి పోలీసులు చెప్పారు. కేసుపై లీగల్ ఫైట్ చేస్తాం. పోలీస్ స్టేషన్‌కు వెళ్తాను. పోలీసులకు సహకరిస్తారు. అక్కడ వెహికిల్ పార్కింగ్ చేయడం సహజం. బేషరతుగా కేసు విత్ డ్రా చేయక పోతే.. ఎఫ్‌టిఎల్‌లో ఇండ్లు కట్టారు. ఆ ఇండ్ల ముందు ధర్నా చేస్తా.

# ఆ 42 భవన స్థలాల అభివృద్ధికి రూ.కోట్ల వ్యయం

ఎమ్మెల్సీ బండా ప్రకాష్ అడిగిన ప్రశ్నకు మంత్రి పొన్నం సమాధానం

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):

42 భవనాలకు స్థలాలు ఇచ్చారు కానీ, వాటి అభివృద్ధి చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. మూడు భవనాలు పని ప్రారంభం అయి మధ్యలో ఉన్నాయని ఎమ్మెల్సీ బండా ప్రకాష్ అడిగిన ప్రశ్నకుమంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం ఇచ్చారు. కులాలకు సంబంధించిన ప్రతినిధులు ఆ స్థలాలు ప్రైవేట్ వ్యక్తుల చేతులకు పోకుండా కాపాడుకోవాలి. కురుమ భవనం పూర్తయిన ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఇతర హాస్టల్ అవసరాలకు వాడాలని వారికే విబేధాలు వచ్చాయన్నారు.

ఆత్మగౌరవ భవనాలకు సంబంధించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి చాంపియన్. బీసీ ప్రజా ప్రతినిధులతో శాసన సభ సమావేశాల్లోపు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. బీసీ సబ్ ప్లాన్ పై గత సంవత్సరం ప్రారంభించాలనుకున్నాము.. ఆ నిధులు వాడతాం.. బలహీన వర్గాల విద్యకు ప్రథమ ప్రాధాన్యత



ఇస్తున్నాం. ఇటీవల జరిగిన సర్వేలో అభివృద్ధి చెందిన కుటుంబాల నివేదిక పరిశీలిస్తే ఏ కుటుంబంలో అయితే ఉన్నత చదువులు ఉన్నాయో వారే అభివృద్ధి చెందారు. బలహీన వర్గాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.



# మూసీ లూటిఫికేషన్ పేరిట బ్లాక్ లిస్టులో పెట్టిన మెయిన్ హార్ట్ కంపెనీకి కట్టబెట్టే కుట్ర

- రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన కంపెనీకి కాంట్రాక్టు ఎలా ఇస్తారు?
- కడుపులో కొండంత విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డికి నరనరాన విషం తప్ప మూసీని ప్రక్షాళన చేయాలన్న విజన్ ఏమాత్రం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్: కలుషితమైన మూసీ కన్నా ముఖ్యమంత్రి ఉపయోగించే భాష నుంచే ఎక్కువ కంపు కొడుతోంది. తన అక్రమ సంపాదనకు అడ్డువస్తున్నారని తమ పార్టీపైన, మూసీని వ్యతిరేకిస్తున్న ప్రజలపైన కడుపులో కొండంత విషం పెట్టుకున్న రేవంత్. డీపీఆర్ సిద్ధం కావడానికి ఇంకా ఏడాది పడుతుందని అంటున్న ముఖ్యమంత్రి ముందే లక్షన్నకోట్లు వ్యయం ఎలా చెప్పారు? డీపీఆర్ కూడా సిద్ధం కాకముందే బుల్‌డోజర్లతో పేదల ఇళ్లను ఎందుకు కూల్చినట్టో సమాధానం చెప్పాలి.

మూసీ లూటిఫికేషన్ పేరిట భారీ దోపిడీ కోసం బ్లాక్ లిస్టులో పెట్టిన మెయిన్ హార్ట్ అనే కంపెనీకి కట్టబెట్టే కుట్ర చేస్తున్నారు. రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన కంపెనీకి కాంట్రాక్టు ఎలా ఇస్తారు?

సమైక్యరాష్ట్రంలో మూసీని కలుషితం చేసిందే 60 సంవత్సరాలపాటు పాలించిన కాంగ్రెస్ టిడిపి ప్రభుత్వాలు. మూసీని ఆనుకుని నివసించే లక్ష మందికి పైగా ప్రజల ఇళ్లను కూల్చి త్వరలోనే వారిని రోడ్డున పడేస్తామని అధికారికంగా ప్రకటించారు. దశాబ్దాలపాటు నల్గొండ జిల్లా ప్రజలను మూసీ మురికితో ఇబ్బందుల పాలుచేసిన పాపం కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలదే. మిషన్ భగీరథ వంటి ప్రతిష్ఠాత్మక పథకంతో నల్గొండలో ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే.

గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి, ముందుగా అవి కాళేశ్వరం నీళ్లా కాదా చెప్పి ముక్కు నేలకు రాయాలి. పరిపాలన అంటే రియల్ ఎస్టేట్ దందా మాత్రమే అని ముఖ్యమంత్రి అనుకుంటున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే అతితక్కువ ఖర్చుతో మూసీ పునరుజ్జీవం కోసం గ్లోబల్ టెండర్లు పిలిచిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఆసక్తి చూపిన 9 కంపెనీలు అన్నిరకాల డిజైన్లు సిద్ధం చేశాయని, వడ్డించిన విస్తరి లాంటి ప్రాజెక్టును పక్కనపెట్టి మళ్లీ కమిషన్ల కోసం కొత్త నాటకానికి తెర లేపారు. దాదాపు 16 వేల కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆ అంచనాలను లక్షన్నర కోట్లకు పెంచి అతిపెద్ద కుంభకోణానికి తెరతీశారు. 1100 కోట్లతో కొండ పోచమ్మ సాగర్ నుంచి గండిపేటకు కాళేశ్వరం నీళ్లను తరలించాలని ప్రణాళికలు రచిస్తే, ఇప్పుడు అంచనాలు అమాంతం పెంచి దండుకోవాలని చూస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డును కనెక్ట్ చేసేలా ఎక్స్ ప్రెస్ వే ప్రణాళిక కూడా గతంలోనే సిద్ధం చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణం పూర్తిచేశాం.

# గృహ జ్యోతి పథకం ద్వారా 52.82 లక్షల మంది లబ్ధి

- లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వం
3,593 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లించింది
-శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):

గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. శాసనమండలిలో సభ్యురాలు విజయశాంతి ప్రశ్నకు సమాధానం గా ఆయన వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు గృహ జ్యోతి లబ్ధిదా రుల సంఖ్య 52, 82, 498 లక్షల మంది కాగా వీరి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 3,593.17 కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో గృహ జ్యోతి లబ్ధిదారుల సంఖ్య 25,35,560 లక్షల మంది కాగా ఎన్పీడీసీఎల్ పరిధిలో 27,46,938 లక్షల మంది ఉన్నారు అని తెలిపారు. ఈ పథకం ద్వారా 52,82,498 లక్షల కుటుం బాలకు 3,593.17 కోట్లు బాగా అవడం మూలంగా వారు సామాజికంగా, ఆరోగ్యకరంగా, ఆర్థికంగా ఎదిగేందుకు పిల్లలను మంచి చదువులు చదివించుకునేందుకు ఈ పథకం ఉపయోగపడిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# సీఎం దగ్గర సబ్జెక్ట్ లేదు.. సంగతీ లేదు

- బబ్రాజమానం బూతు గోవిందం
- తెలంగాణ ప్రాజెక్టులపై కేసులు వేసిన వ్యక్తి ని సలహాదారు గా నియమించుకుంటారా?
- బనకచర్ల ఎక్కడుందో కూడా తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి.
- దేవాదుల ఏ బేసిన్ లో ఉందో కూడా తెలియదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కేపి వివేకానంద

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): నూతన సంవత్సరం బూతు సంవత్సరం లాగా ప్రారంభం అయింది. సీఎం దగ్గర సబ్జెక్ట్ లేదు, సంగతీ లేదు. బబ్రాజమానం బూతు గోవిందం. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లేదుగానీ బూతులు ఎక్కువ ఉన్నాయి. కేసీఆర్ ను ఇష్టానుసారంగా మాట్లాడారు. ఉరి తీయాలి అంటాడు, సలహాలు ఇవ్వాలని అంటాడు. తెలంగాణ ప్రజల నుంచి మీకు పూర్తి స్తాయి వ్యతిరేకత ఉంది.

జూరాలలో ఇవాళ కూడా క్రాప్ హాలిడే ప్రకటించింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో నీటి విడుదల జరుగుతుంది.పక్క రాష్ట్రం తో ఉన్న సమస్యలు తెలంగాణ పట్ల సోయి ఉన్నోళ్లు, అవగాహన ఉన్నవారు సలహాదారు గా ఉండాలి. కానీ ఆదిత్యనాద్ దాస్ సలహాలు తీసుకుని ఏపీకి నీళ్ళు దోచిపెడుతున్నారు. ఆంధ్ర వ్యక్తి గా తెలంగాణ ప్రాజెక్టులపై కేసులు వేసిన వ్యక్తిని సలహాదారుగా నియమించుకుంటారా? ఇప్పటికైనా ఆదిత్యనాద్ దాస్ ను తొలగించి తెలంగాణ వ్యక్తిని నియామించండి.

ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. భేషజాలకు పోకుండా తెలంగాణ వ్యక్తిని నియమించండి. బేసిక్ కూడా మీకు అర్థం కావడం లేదు. ట్రిబ్యునల్ లో వాదనలు జరుగుతున్నాయి కదా? నీటి వాటాల విషయంలో కేసీఆర్ చేసిన కృషి ఫలితం తెలంగాణ వాటా దక్కింది. పాత పాట పాడుతూ రేవంత్ రెడ్డి పాడుతున్నారు. బనకచర్ల ఎక్కడుందో కూడా తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి.

దేవాదుల ఏ బేసిన్ లో ఉందో కూడా తెలియదు. వితండ వాదం చేయకుండా సబ్జెక్ట్ తెలుసుకోండి. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ఇప్పటి వరకు తట్టెడు మట్టి తీయలేదు. పిచ్చి మాటలు మానేసి రేవంత్ రెడ్డి హుందాగా మాట్లాడాలి. రేవంత్ రెడ్డికి ఈ ఏడాది మంచి బుద్ధి ఇవ్వాలని, మీ గుణం మారాలి అని కోరుకుంటున్నా.

ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు దగ్గరికి వెళ్ళి వీడియోలు





తీయించి అసెంబ్లీ ప్రారంభం కాకముందే వీడియో రిలీజ్ చేసి డ్రామాలు చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడుపై ఇష్టానుసారంగా బయట మాట్లాడుతారు. లోపల డ్రామాలు ఆడుతున్నారు. ఇన్ని రోజుల సభలో ప్రతిపక్షం అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పలేదు.

అధికార మదం తో కాంగ్రెస్ పార్టీ నేతలకు కళ్ళు నెత్తికెక్కాయి. మేము మాట్లాడుతుంటే మైకులు కట్ చేస్తున్నారు. అడ్డుపడుతున్నారు. కేసీఆర్ గొంతుకై మేము మాట్లాడతాం. తప్పులు సరిదిద్దుకుని పాలన చేయడం చేతకాదు.బీహార్ వాళ్ళ చేతిలో రాష్ట్రం పెట్టారు అని గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడలేదా? శాసనసభ జీరో అవర్ తో స్టార్ట్ చేశారు. కొత్త సంప్రదాయం తెరలేపారు. మా పార్టీ తరుపున ఏ అంశం పైనైనా చర్చ కు సిద్ధంగా ఉన్నం.

# ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- సాధ్యమైనంత త్వరగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం
- మెడికల్, సప్లమెంటరీ శాలరీ పెండింగ్ బిల్స్ మొత్తం క్లియర్ చేశాం
- ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయసు పెంచింది
- శాసన పరిషత్తులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. గాడి తప్పిన ఆర్థిక విధానాన్ని దారిలో పెడుతున్నాం. సాధ్యమైనది త్వరగా ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఉదయం శాసన పరిషత్తులో సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం సవివరంగా సమాధానం ఇచ్చారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు వివిధ అవసరాల కోసం తీసుకున్న ఈ ఇఓఎ ల కు ప్రతినెలా మొదటి తేదీన చెల్లించకపోతే బ్యాంకులు వారి ఖాతాలు డిఫాల్ట్ జాబితాలో చేరుస్తాయి. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు 18 వ తారీఖున కూడా జీతాలు ఇచ్చిన పరిస్థితి ఉంది. దాంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మా ప్రభుత్వం వచ్చాక ఆలోచన చేసి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపాము. ఉద్యోగులు మాలో భాగస్వాములుగా భావించి మేము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతినెలా ఒకటవ తేదీన ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నాం అన్నారు.

ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు ఉద్యోగుల ప్రయోజనాలు చెల్లించకుండా రిటైర్మెంట్ వయోపరిమితిని మూడు సంవత్సరాలకు గత ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచకపోయి ఉంటే వాస్తవంగా 2021 నుంచి 2023 మధ్య సంవత్సరాల్లో 26,854 మంది పదవి విరమణ పొందాలి కానీ ఓయోపరిమితి పెంపుతో కేవలం 6,354 మంది మాత్రమే రిటైర్ అయ్యారని ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఆనాడు వాస్తవాలు తెలియక కొంతమంది పాలాభిషేకాలు చేశారని అన్నారు.

2023 డిసెంబర్ నాటికి గత ప్రభుత్వం మాకు వివిధ రకాల బకాయిల కింద 43,154 కోట్లు బిల్స్ పెండింగ్ లో పెట్టి వెళ్లిపోయిందని తెలిపారు. ఇందులో కేవలం ఉద్యోగుల బకాయిలే 4,575 కోట్లు ఉన్నాయి ఈ విషయాన్ని ఆర్థిక శ్వేత పత్రంలో సైతం వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ బెనిఫిట్స్ 1,752 కోట్ల రూపాయలు చెల్లించాము ఉద్యోగుల పెండింగ్ బిల్లులు 6,244 కోట్లు ఉన్నాయి ప్రాధాన్యత క్రమంలో ప్రతినెల ఇబ్బంది లేకుండా చెల్లిస్తూ వెళ్తున్నామని తెలిపారు. ప్రతినెల అదనంగా ఉద్యోగుల



బకాయిలను క్లియర్ చేసేందుకు 700 కోట్లకు తక్కువ కాకుండా విడుదల చేస్తున్నామని వివరించారు.

గత ప్రభుత్వం కనీసం ఒకటవ తేదీన జీతాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు సకాలంలో చెల్లింపులు చేయలేక విష వలయంలో చిక్కుకొనిపోయారని మేము రాగానే వారితో మాట్లాడి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతి నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని విధానపరమైన నిర్ణయం తీసుకొని ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా చెల్లిస్తున్నాం, మెడికల్ బిల్లులు పెండింగ్ లో పెట్టడం అమానవీయ అంశంగా మా ప్రభుత్వం భావించి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న 200 కోట్ల పైన మెడికల్ బిల్లులు మొత్తాన్ని క్లియర్ చేశాం.

ఇకనుంచి ఏ నెలకు ఆ నెల మెడికల్ బిల్లులు క్లియర్ చేస్తామని తెలిపారు. ఇక సప్లిమెంటరీ శాలరీ ల విషయానికొస్తే 560 కోట్లు బకాయిలు మొత్తం క్లియర్ చేశాం ఇకనుంచి సప్లమెంటరీ శాలరీ బకాయిలు ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామని డివిడి సీఎం తెలిపారు.

ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన హెల్త్ స్కీమును వారే డిజైన్ చేసుకొని రావాలని చెప్పాం, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో ప్రతి నెలా టెన్షన్ గా మొదటి తేదీన జీతాలు చెల్లించడం కూడా గొప్ప విషయమే అని డిప్యూటీ సీఎం తెలిపారు. మొదటి తేదీ నా జీతాలు ఇవ్వకపోతే ఉద్యోగులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీల కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందని తెలిపారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**